

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 124 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 27 డిసెంబర్ 2024 | వెల : 4/-



## రేవంత్ రెడ్డి ప్రతిపాదనకు ఏకగ్రీవ ఆమోదం

- వచ్చే ఏడాది జనగణనలో కులగణన కూడా చేయాలని రేవంత్ రెడ్డి ప్రతిపాదన
- సీడబ్ల్యూసీ తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని సూచన
- నియోజకవర్గాల పెంపులో దక్షిణాదికి నష్టం జరగకుండా చూడాలన్న సీఎం



# రాజ్యాంగ సంస్థలు మోదీ గుప్పెట్లో!



- 'ఎన్నికల సంఘంపై ప్రజలకు నమ్మకం పోతోంది
- మోదీ సర్కారే కారణం.. తుది శ్వాస వరకు మా పోరాటం'
- ఎన్నికల సంఘం నిష్పాక్షికతపై సందేహాలు
- మోదీ సర్కారు వైఖరే కారణమన్న కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- నెహ్రూ, గాంధీ సిద్ధాంతాలు, అంబేద్కర్ గౌరవం కోసం చివరి శ్వాస వరకు పోరాడతామని స్పష్టం

**బెళగావి**

ఎన్నికల సంఘం నిష్పాక్షికతపై సందేహాలు తలెత్తుతున్నాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఆరోపించారు. మోదీ సర్కారు వైఖర అందుకు కారణమన్న ఆయన, రాజ్యాంగ సంస్థలన్నింటినీ తన గుప్పెట్లో పెట్టుకునేందుకు యత్నిస్తోందని విమర్శించారు. జవహర్‌లాల్ నెహ్రూ, గాంధీ సిద్ధాంతాలు, బీఆర్ అంబేద్కర్ గౌరవం కోస చివరి శ్వాస వరకు కాంగ్రెస్ పోరాడుతుందని గురువారం బెళగావిలో జరుగుతున్న సీడబ్ల్యూసీ సమావేశంలో స్పష్టం చేశారు. త్వరలోనే పార్టీ పదవులన్నింటినీ భర్తీ చేస్తామని ప్రకటించారు. మహాత్మాగాంధీ కాంగ్రెస్ పగ్గాలు చేపట్టి వందేళ్లు పూర్తయిన సందర్భంగా ఆ పార్టీ అత్యున్నత నిర్ణాయక మండలి అయిన వర్కింగ్ కమిటీ కర్ణాటక బెళగావిలో ప్రత్యేకంగా సమావేశమైంది. బెళగావిలో జరిగిన కార్యక్రమంలోనే మహాత్మాగాంధీ కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించగా అదేచోట - మిగతా3లో



## తెలంగాణలో తగ్గిపోతున్న అడవుల విస్తీర్ణం

- అంతా పలుచబడి పోయాయి ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్
- రాష్ట్రంలోని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో కేవలం 454 చదరపు కిలోమీటర్లలోనే పాతవిగా పరిగణించే చెట్లున్నాయి.
- తెలంగాణలో 2021-23 మధ్యకాలంలో 100.42 చదరపు కిలోమీటర్ల అటవీ విస్తీర్ణం తగ్గింది
- ఇదే నిజం అంటోంది కేంద్ర అటవీ పర్యావరణ మంత్రిత్వ శాఖ

**హైదరాబాద్**

తెలంగాణ అడవులు గత కొన్నేళ్లుగా బాగా పెరగడం లేదు. థిక్ ఫారెస్ట్ అన్నది లేదు. అంతా పలుచబడి పోయాయి. ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ 2023 ప్రకారం, రాష్ట్రంలోని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో కేవలం 454 చదరపు కిలోమీటర్లలోనే పాతవిగా పరిగణించే చెట్లున్నాయి. వన్యప్రాణి అభయారణ్యాలు, - మిగతా3లో



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత

- తీవ్ర అనారోగ్యంతో ఢిల్లీ ఎయిమ్స్ లో చేరిన మన్మోహన్ సింగ్
- ఎమర్జెన్సీ విభాగంలో చికిత్స
- పరిస్థితి విషమించి తుది శ్వాస విడిచిన కాంగ్రెస్ సీనియర్ నేత

# నిబంధనల రైతు భరోసా!

- అదాయపు పన్ను చెల్లించే వారు, ప్రభుత్వ ఉద్యోగులతోపాటు ప్రజా ప్రతినిధులకు.. ఈ పథకం వర్తించకుండా ప్రభుత్వం చర్యలు
- ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం తరహాలో.. ఈ పథకాన్ని సైతం అమలు చేయ్యాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయిస్తున్నట్లు సమాచారం.
- ఖరీఫ్, రబీ సీజన్‌లకు ఎకరానికి రూ. 5000 చొప్పున రెండు సీజన్లకు కలిపి రూ. 10,000 పెట్టుబడిగా ఇవ్వనుంది.
- ఇక సాగు భూములు కచ్చితంగా గుర్తించేందుకు శాటిలైట్ ఇన్ఫర్మేషన్ వినియోగంపై సైతం ప్రభుత్వం దృష్టి



**హైదరాబాద్**

రాష్ట్రంలోని రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం రైతు బంధు పథకాన్ని తీసుకు వచ్చింది. రైతు బంధు పథకాన్ని ఏడెకరాల వరకు పరిమితి విధించింది. అయితే అదాయపు పన్ను చెల్లించే వారు, ప్రభుత్వ ఉద్యోగులతోపాటు ప్రజా ప్రతినిధులకు.. ఈ పథకం వర్తించకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందుకోసం రైతు భరోసా మార్గదర్శకాలను తెలంగాణ ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం తరహాలో.. ఈ పథకాన్ని సైతం అమలు చేయ్యాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయిస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగా కుటుంబంలో ఎంతమంది పేరిట భూమి ఉన్నా.. అందరిని ఒకే లెక్క కట్టి కుటుంబాన్ని ఓ - మిగతా3లో

- సినీ ప్రముఖులకు తేల్చి చెప్పిన సీఎం
- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి భేటీలో సినీ ప్రముఖులు
- సుమారు 50 మందికి పైగా సినీ ప్రముఖులు సమావేశం
- చిత్ర పరిశ్రమ అభివృద్ధి, సమస్యల పరిష్కారంపై చర్చ
- అసెంబ్లీలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటాం
- శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు

# ఇకపై బెనిఫిట్ షోలు ఉండవు





2

# ఇకపై బెనిఫిట్ షోలు ఉండవు



**హైదరాబాద్ :** సంధ్యా థియేటర్ ఘటన అటు సినీ పరిశ్రమలో తీవ్ర కలకలం రేపింది. ముఖ్యంగా అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్ లో వచ్చిన 'పుష్ప 2' సినిమాకు సంబంధించి డిసెంబర్ 4వ తేదీన బెనిఫిట్ షో వేశారు. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్ లో ఉన్న సంధ్యా థియేటర్ కి అల్లు అర్జున్ ఫ్యామిలీతో సహా రావడంతో.. అక్కడ తొక్కిస లాట జరిగింది. ఈ తొక్కిసలాటలో రేవతి మరణించగా.. ఆమె కొడుకు శ్రీ తేజ ప్రస్తుతం హాస్పిటల్లో చికిత్స తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ విషయంపై సీరియస్ అయిన తెలంగాణ సర్కార్, ఇకపై బెనిఫిట్ షోలు ఉండవని, టికెట్ ధరల పెంపు ఉండదని, షాకింగ్ కామెంట్లు చేశారు. దీంతో సినీ సెలబ్రిటీలు, దర్శకులు, నిర్మాతలు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి తమ సమస్యను వెల్లబుచ్చుకోవడానికి సినీ పెద్దలంతా బయలుదేరిన విషయం తెలిసిందే.

ఇకపై బెనిఫిట్ షోలు ఉండవని సీఎం రేవంత్ రెడ్డి సినీ ప్రముఖులకు తేల్చి చెప్పారు. అసెంబ్లీలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని తెలిపారు. శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. ప్రభుత్వం ఇండస్ట్రీతోనే ఉంటుందన్నారు. అభిమానుల్ని కంట్రోల్? చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదేనని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో పరిశ్రమ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన, మహిళా భద్రతపై ప్రచారంలో సినీ ప్రముఖులు చొరవ చూపాలన్నారు.

ఆలయ పర్యటకం, ఎకో టూరిజంను ప్రచారం చేయాలని ఆదేశించారు. ఇన్వెస్ట్ మెంట్ల విషయంలోనూ ఇండస్ట్రీ సహకరించాలని కోరారు. ఇకపై బౌన్సర్లపై సీరియస్‌గా ఉంటామని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రంగా ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు ఆధ్వర్యంలో సుమారు 50 మంది సినీ ప్రముఖులు సీఎంతో సమావేశమయ్యారు.

సినీ పరిశ్రమ సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం : సినీ పరిశ్రమలో సమస్యల పరిష్కారానికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. టికెట్ ధరలు, బెనిఫిట్ షోలపై చర్చించి నిర్ణయించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అలాగే సినీ పరిశ్రమ సమస్యలపై చర్చించి నిర్ణయించాలన్నారు. సినీ పరిశ్రమ తరఫున సీఎంకు తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి వినతి పత్రం అందించింది.

మీడియాతో మాట్లాడిన ఎఫ్‌డీసీ ఛైర్మన్‌దిల్ రాజు : హైదరాబాద్‌ను సినీ పరిశ్రమకు అంతర్జాతీయ హబ్‌గా చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్‌రాజు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, సినీ పరిశ్రమకు మధ్య గ్యాప్ ఉందనే అపోహలున్నాయన్నారు. సినీ పరిశ్రమ అంశాలను తెలంగాణ ప్రభుత్వం దృష్టికి తెచ్చామని చెప్పారు. తెలుగు సినీ పరిశ్రమను ప్రపంచవ్యాప్తంగా చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలుగు సినీ పరిశ్రమ అంశాలను మరోసారి భేటీలో చర్చిస్తామన్నారు. టికెట్ ధరలు, బెనిఫిట్ షోలు అనేవి చిన్న విషయాలని దిల్ రాజు పేర్కొన్నారు. ఎఫ్‌డీసీ ఆధ్వర్యంలో సీఎంతో భేటీ జరిగిందన్నారు.

తెలుగు సినిమాలకు జాతీయ స్థాయిలో స్పందన వస్తోందని ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు తెలిపారు. తెలుగు సినిమాను ప్రపంచస్థాయికి తీసుకెళ్లాలని రేవంత్ రెడ్డి చెప్పారని వివరించారు. సినీ పరిశ్రమ, ప్రభుత్వం కలిసి పని చేయాలని రేవంత్? రెడ్డి చెప్పారన్నారు. హైదరాబాద్‌లో హాలీవుడ్ చిత్రీకరణలు జరిగేందుకు సలహాలు కోరారన్నారు. చిత్రీకరణలకు ప్రభుత్వం తరఫున చేయాల్సిన ఏర్పాట్ల గురించి అడిగారని దిల్ రాజు చెప్పారు. ఎఫ్‌డీసీలో చర్చించి తెలంగాణ ప్రభుత్వానికి సూచనలు ఇస్తామని దిల్ రాజు వెల్లడించారు.

**సీఎంతో మాట్లాడిన సినీ ప్రముఖులు :**

హైదరాబాద్ ప్రపంచ సినిమా రాజధాని కావాలి : ప్రభుత్వం మూలధన పెట్టుబడులు కల్పిస్తేనే మన సినీ పరిశ్రమ ప్రపంచ స్థాయికి ఎదిగిందని సీఎంతో సినీ హీరో నాగార్జున తెలిపారు. హైదరాబాద్ ప్రపంచ సినిమా రాజధాని కావాలనేది మా కోరిక అని చెప్పారు. యూనివర్సల్ లెవల్‌లో స్టూడియో సెటప్‌లు ఉండాలన్నారు. సీఎంతో దర్శకుడు త్రివిక్రమ్ మాట్లాడుతూ.. మర్రి చిన్నారెడ్డి, అక్కినేని వల్లే పరిశ్రమ హైదరాబాద్‌కు వచ్చిందని గుర్తు చేశారు.

**అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ జరగాలి**

అందరూ సీఎంలు సినీ పరిశ్రమను బాగానే చూసుకున్నారని దిగ్గజ దర్శకుడు రాఘవేంద్రరావు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం సినీ పరిశ్రమను బాగా చూసుకుంటోందన్నారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించాలని కోరుతున్నామని రాఘవేంద్రరావు సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా దిల్ రాజును నిర్మించడంపై సినీ పరిశ్రమ హర్షం వ్యక్తం చేస్తోందని సీఎంతో తెలిపారు.

**సంధ్య థియేటర్ ఘటన మమ్మల్ని బాధించింది.**

సినిమా రిలీజ్‌లో కాంపిటిషన్ వల్లే ప్రమోషన్ కీలకంగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా సినిమా రిలీజ్ ఉండడం వల్ల..ప్రమోషన్‌ను విస్తృతంగా చేస్తున్నాం..ఇక చివరిగా బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వాలని తమ ప్రతిపాదనను సీఎం ముందు పెట్టగా సీఎం తన నిర్ణయాన్ని ఇలా వివరించారు.

సీఎం రేవంత్ రెడ్డి ఏమన్నారంటే..

బెనిఫిట్ షో విషయంలో జరిగిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఇకపై బెనిఫిట్ షోలు ఉండవని.. బెనిఫిట్ షోల విషయంలో తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోబోమని స్పష్టం చేశారు. అంతేకాదు అసెంబ్లీ సాక్షిగా చెప్పిన దానికే కట్టుబడి ఉంటామని, బెనిఫిట్ షోలు ఉండవని ఇండస్ట్రీ పెద్దలకు సీఎం తేల్చిచెప్పారు.

**శాంతిభద్రతల విషయంలో రాజీ లేదు**

నీ ప్రముఖుల భేటీ అయిన సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. టాలీవుడ్‌కి పూర్తి మద్దతు ఉంటుందన్నారు. సంధ్య థియేటర్ ఘటనపై ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ ప్రాణాలు కోల్పోవడం వల్లనే ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందన్నారు. అసెంబ్లీలో చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నామన్న రేవంత్ ఇకపై బెనిఫిట్ షోలు ఉండబోమని తేల్చి చెప్పారు. శాంతిభద్రతల విషయంలో రాజీ లేదన్న సీఎం రేవంత్.. ఇకపై బౌన్సర్లపై సీరియస్‌గా ఉంటామన్నారు. తమది ప్రజా ప్రభుత్వం అంటున్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. సినీ పరిశ్రమలో రాజకీయ జోక్యం ఉండొద్దన్నారు. తెలంగాణ రైజింగ్‌లో బిజినెస్ మోడల్‌ని తీసుకెళ్దామన్నారు భట్టిప్రజల భద్రత తమకు అత్యంత ముఖ్యం అంటున్నారు డీజీపీ జితేందర్. షోలు నిర్వహించేప్పుడు ప్రజలకు అసౌకర్యం లేకుండా చూడాలంటున్నారు. ముందస్తుగా అనుమతులు తీసుకోవచ్చు, అయితే అందులో ఉన్న షరతులు కూడా పాటించాలన్నారు. బౌన్సర్ల ప్రవర్తనపై తీవ్రమైన ఆందోళన ఉందన్న డీజీపీ బౌన్సర్లు సహకరించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవు అంటూ డీజీపీ హెచ్చరించారు. అలాగే ప్రభుత్వంపై తమకు నమ్మకం ఉందన్నారు దగ్గుబాటి సురేష్‌బాబు. హైదరాబాద్‌ను ఇంటర్నేషనల్ ఫిల్మ్ డెస్టినేషన్ చేయాలనేది డ్రీమ్ అన్నారు. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సహా అన్ని ఏజెన్సీలకు హైదరాబాద్ కేరాఫ్‌గా ఉండాలన్నారు సురేష్‌బాబు. మర్రిచెన్నారెడ్డి, అక్కినేని వల్లే పరిశ్రమ హైదరాబాద్‌కి వచ్చిందన్నారు త్రివిక్రమ్. అదేవిధంగా ప్రభుత్వాన్ని కలిసే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు చెప్పారు అల్లు అరవింద్. సంధ్య థియేటర్ లాంటి ఘటనలు పునరావృతంకాకుండా చూస్తామన్నారు. తెలుగు నిర్మాతలకు ఈరోజు శుభదినమన్నారు. హైదరాబాద్ వరల్డ్ షూటింగ్ డెస్టినేషన్ కావడానికి ప్రభుత్వానికి సహకరిస్తామన్నారు అల్లు అరవింద్. ఎలక్షన్ రిజల్ట్ లాగే సినిమా రిలీజ్ ఫస్ట్‌డే ఉంటుందన్నారు మురళీమోహన్. సంధ్య థియేటర్ ఘటన మమ్మల్ని బాధించిందన్నారు. సినిమా రిలీజ్‌లో కాంపిటిషన్ వల్లే ప్రమోషన్ కీలకంగా మారిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు సినిమాలు విడుదలవుతున్నాయి, ప్రమోషన్‌ను విస్తృతంగా చేస్తున్నామన్నారు. అందరు సీఎంలు ఇండస్ట్రీని బాగా చూసుకున్నారన్నారు రాఘవేంద్రరావు. రేవంత్ సర్కార్ కూడా ఇండస్ట్రీని బాగా చూసుకుంటోందన్నారు. గతంలో చిల్డ్రన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను చంద్రబాబు హైదరాబాద్‌లో నిర్వహించారని.. ఇప్పుడు ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను హైదరాబాద్‌లో పెట్టాలని కోరుతున్నామన్నారు రాఘవేంద్రరావు. యూనివర్సల్ లెవెల్‌లో స్టూడియో సెటప్ ఉండాలన్నారు సీఎంతో సమావేశంలో నాగార్జున. హైదరాబాద్ వరల్డ్ సినిమా క్యాపిటల్ కావాలన్నారు. ప్రభుత్వం క్యాపిటల్ ఇన్‌సెంటివ్‌లు ఇస్తే సినీ పరిశ్రమ గ్లోబల్ స్థాయికి ఎదుగుతుందన్నారు నాగార్జున. హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్‌తో సినీ ప్రముఖులు భేటీ అయ్యారు. మొత్తం 46 మంది టాలీవుడ్ ప్రముఖులు ఈ భేటీకి హాజరయ్యారు. 21 మంది నిర్మాతలు, 13 మంది దర్శకులు, 11 మంది నటులు, హోంశాఖ సెక్రటరీ రవిగుప్తా, డీజీపీ జితేందర్ ఈ భేటీలో పాల్గొన్నారు.

# పొగమంచు ఎఫెక్ట్.. 15కుపైగా రైళ్లు ఆలస్యం

దేశ రాజధాని ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో గురువారం దట్టమైన పొగమంచు కమ్ముకుంది. దీంతో దేశవ్యాప్తంగా ఢిల్లీకి వచ్చే 18 రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఈ క్రమంలో ఢిల్లీకి వచ్చే ట్రైన్స్ ఆలస్యం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీ నుంచి మళ్లీ ప్రయాణించే రైళ్లు కూడా ఆలస్యం కానున్నాయి. ప్రధానంగా ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బీహార్, హర్యానా, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలలో పొగమంచు తీవ్రంగా కనిపించింది. ఇది రైల్వే ప్రయాణాలను ప్రభావితం చేసింది. రైల్వే పట్టాలు కనబడకపోవడం, దృష్టి పరిమితి కారణంగా రైళ్ల వేగాన్ని తగ్గించడం వంటి సమస్యలకు దారి తీసింది.



**ప్రయాణికుల ఇబ్బంది**

ఈ పొగమంచు కారణంగా అనేక రైళ్ల రాకపోకలు ఆలస్యం అవ్వడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సాధారణంగా డిసెంబర్ చివరి వారంలో పొగమంచు మరింత తీవ్రం అయ్యింది. కానీ ఈ రోజు అది మరింత వేగంగా విస్తరించింది. ఉదయం 5 గంటలకు పొగమంచు గరిష్ట స్థాయికి చేరుకుంది. దాంతో రైళ్ల రాకపోకలు, ప్రత్యేకంగా ఢిల్లీ, పట్నా, లక్నో, వర్ణాసి, అహ్మదాబాద్, ముంబై వంటి ప్రధాన నగరాలకు వెళ్లే ట్రైన్లు ఆలస్యం అయ్యాయి. భారీ పొగమంచు కారణంగా రైల్వే అధికారులు ట్రైన్ సర్వీసులను సురక్షితంగా నిర్వహించడానికి సిగ్నల్ వ్యవస్థను మరింత క్రమబద్ధీకరించాల్సి వస్తుంది.

**హెల్ప్‌లైన్ నంబర్లు**

జాతీయ రైల్వే భద్రతా బృందాలు ఈ సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. పలు రైళ్లను గడువు సమయం పెంచి, జాగ్రత్తగా నడిపిస్తున్నారు. ఈ క్రమంలో ప్రయాణికులు, ట్రైన్ ఆలస్యం గురించి ముందస్తు సమాచారం పొందటానికి రైల్వే అధికారిక వెబ్‌సైట్‌లు, ప్రత్యేక అప్లికేషన్లు, హెల్ప్‌లైన్ నంబర్లను ఉపయోగించాలని అధికారులు సూచించారు. ప్రయాణీకుల భద్రత కోసం కొన్ని రైళ్లను రద్దు చేయడానికి కూడా నిర్ణయాలు తీసుకుంటున్నారు. పొగమంచు కారణంగా రైళ్ల ఆలస్యాలు కొనసాగుతాయని, సాధారణ పరిస్థితులకు తిరిగి వచ్చేందుకు కొంత సమయం పడుతుందని అధికారులు అన్నారు.

**ఢిల్లీకి ఆలస్యం అయిన రైళ్ల జాబితా ఇదే**

ఈ క్రమంలో ఉదయం 7:07 గంటలకు చేరుకోవాల్సిన అవధ్ అస్సాం ఎక్స్‌ప్రెస్ 4 గంటల 38 నిమిషాలు ఆలస్యంగా నడుస్తోంది తెల్లవారుజామున 4:00 గంటలకు చేరుకోవాల్సిన ఉంచహార్ ఎక్స్‌ప్రెస్ 3 గంటల 49 నిమిషాలు ఆలస్యంగా నడుస్తోంది

ఉదయం 7:20 గంటలకు చేరుకోవాల్సిన విక్రమశిల ఎక్స్‌ప్రెస్ 1 గంట 65 నిమిషాలు ఆలస్యంగా నడుస్తోంది ఉదయం 7:55 గంటలకు చేరుకోవాల్సిన ఎస్ క్రాంతి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ 1 గంట 23 నిమిషాలు ఆలస్యంగా నడుస్తోంది ఉదయం 8:30 గంటలకు రావాల్సిన శివగంగా ఎక్స్‌ప్రెస్ 1 గంట 10 నిమిషాలు ఆలస్యంగా నడుస్తోంది ఉదయం 6:40 గంటలకు చేరుకోవాల్సిన దురంతో ఎక్స్‌ప్రెస్ 2 గంటల 56 నిమిషాలు ఆలస్యంగా నడుస్తోంది ఉదయం 6:05 గంటలకు రావాల్సిన పూర్వ ఎక్స్‌ప్రెస్ 4 గంటలు ఆలస్యంగా నడుస్తోంది ఉదయం 7:07 గంటలకు రావాల్సిన అవధ్ అస్సాం ఎక్స్‌ప్రెస్ 4 గంటల 38 నిమిషాలు ఆలస్యంగా బయలుదేరింది

ఉదయం 9:10 గంటలకు రావాల్సిన గోడాన్ ఢిల్లీ ఎక్స్‌ప్రెస్ 1 గంట 10 నిమిషాలు ఆలస్యంగా వచ్చింది

ఉదయం 9:45 గంటలకు రావాల్సిన న్యూ ఢిల్లీ ఎక్స్‌ప్రెస్ 1 గంట 5 నిమిషాలు ఆలస్యంగా బయలుదేరింది

తెల్లవారుజామున 4:45 గంటలకు రావాల్సిన సద్భావన ఎక్స్‌ప్రెస్ 36 నిమిషాలు ఆలస్యమైంది

ఉదయం 7:30 గంటలకు చేరుకోవాల్సిన లక్నో న్యూఢిల్లీ ఏసీ ఎక్స్‌ప్రెస్ 45 నిమిషాలు ఆలస్యంగా వచ్చింది

ఉదయం 6:55 గంటలకు రావాల్సిన లక్నో మెయిల్ 1 గంట 38 నిమిషాలు ఆలస్యమైంది

ఉదయం 7:40 గంటలకు రావాల్సిన సప్త్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ 45 నిమిషాలు ఆలస్యంగా బయలుదేరింది

ఉదయం 7:55కి చేరుకోవాల్సిన సుహెల్‌దేవ్ సూపర్‌ఫాస్ట్ 39 నిమిషాలు ఆలస్యమైంది

దీంత్లోపాటు ఉదయం 6:30 గంటలకు రావాల్సిన పద్మావత్ ఎక్స్‌ప్రెస్ 3 గంటల 11 నిమిషాలు ఆలస్యంగా బయలుదేరింది. ఉదయం 9:10 గంటలకు రావాల్సిన సత్యాగ్రహ ఎక్స్‌ప్రెస్ 1 గంట 58 నిమిషాలు ఆలస్యంగా వచ్చింది. ఉదయం 7:40 గంటలకు రావాల్సిన ఎంపీ సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ 33 నిమిషాలు ఆలస్యమైంది. ఉదయం 7:15 గంటలకు చేరుకోవాల్సిన దుర్గ్ %హమీవీ రాఖీ% 2 గంటల 3 నిమిషాలు ఆలస్యమైంది.

## నడిరోడ్డుపై మంటల్లో చిక్కుకున్న రూ.కోట్లు ఖరీదైన లాంబోర్గినీ కారు



మహారాష్ట్ర ముంబైలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. కోస్టల్ రోడ్‌లో కోట్ల ఖరీదైన లగ్జరీ లాంబోర్గినీ కారు మంటల్లో చిక్కుకుంది బుధవారం రాత్రి 10:20 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకొని దాదాపు 45 నిమిషాలు శ్రమించి మంటలను ఆర్పివేశారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు తెలియరాలేదు. గుజరాత్ రిజిస్ట్రేషన్‌తో ఉన్న ఆరెంజ్ కలర్ కారు క్యాబిన్‌లో మంటలు వస్తున్న వీడియోను వ్యాపార దిగ్గజం గౌతమ్ సింఘానియా ఎక్స్ వేదికగా షేర్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది. ఈ కారు ఖరీదు రూ.9 కోట్లు అని సమాచారం.

## ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్‌ను పంపించేందుకు ఆప్ ప్రయత్నాలు..!



ప్రతిపక్ష ఇండియా కూటమిలో విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ముఖ్యంగా కూటమి భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్ ఆప్ మధ్య వైరం రోజురోజుకూ పెరిగిపోతోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆమ్ ఆద్మీ పార్టీపై కాంగ్రెస్ ఆరోపణలతో ఈ వైరం మరింత ముదురుతోంది. తాజాగా ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలిసింది.

సెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆమ్ ఆద్మీ పార్టీ ఇస్తున్న ఎన్నికల హామీలపై కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఎన్నికల సందర్భంగా ఆచరణ సాధ్యం కాని హామీలు అమలు చేస్తామని కేజ్రీవాల్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ హస్తం పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు ఆప్ ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు కూటమి నుంచి కాంగ్రెస్‌ను బయటకు పంపించేలా ఇతర పార్టీలను ఒప్పించేందుకు ఆప్ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు సమాచారం. కేంద్రంలో బీజేపీని అధికారం నుంచి దించేయాలన్న ప్రధాన లక్ష్యంతో సుమారు 24 విపక్ష పార్టీలతో ఏర్పడిన ఇండియా కూటమి బీటలు వారుతున్నది. ఇప్పటికే కూటమిలో ఉన్న విభేదాలు లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్ఫుటం కాగా, ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీ పట్ల అందులోని పార్టీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. 'ఎన్నికల్లో విజయం సాధించి పెట్టలేని నాయకుడిని మనం ఇంకా ఎంతకాలం భరించాలి' అన్న ధోరణి ఆ పార్టీల్లో ఇటీవల అధికమైంది. రాహుల్ నాయకత్వంలో బీజేపీని ఎదుర్కోవడం కష్టమేనని, కాంగ్రెస్‌ను నమ్ముకుంటే తామూ మునగడం ఖాయమని ఆయా పార్టీల నేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రత్యామ్నాయంగా బెంగాల్ సీఎం మమతా బెనర్జీ (%మీఘఎఘ్ఘ ధ్రుఅవతీయవవ%) నాయకత్వానికి జై కొడుతున్నారు. ఇప్పటికే సమాజ్‌వాదీ, ఎన్సీపీ (శరద్‌చంద్ర పవార్), శివసేన (యూబీటీ) సహా పలు మిత్రపక్ష పార్టీలు దీదీకి మద్దతు తెలిపిన విషయం తెలిసిందే.

## అస్వస్థతకు గురైన సోనియా గాంధీ



కాంగ్రెస్ పార్టీ మాజీ అధినేత్రి, రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ అస్వస్థతకు గురయ్యారు. అస్వస్థత కారణంగా ఆమె కర్ణాటకలోని బెళగావిలో జరుగుతున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలకు దూరమయ్యారు. 'నవ సత్యాగ్రహ బైఠక్' పేరిట నిర్వహిస్తున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలకు సీడబ్ల్యూసీ సభ్యులతో పాటు, శాశ్వత ఆహ్వానితులు, ప్రత్యేక ఆహ్వానితులు, రాష్ట్రాల పీసీసీ అధ్యక్షులు, మాజీ సీఎంలు, పార్లమెంటరీ పార్టీ ఆఫీస్ బేరర్లు... ఇలా దాదాపు 200 మంది కాంగ్రెస్ నేతలు ఈ సమావేశాల్లో పాల్గొంటున్నారు. అయితే, సోనియా అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న నేపథ్యంలో, ప్రియాంక గాంధీ తల్లి వెంటే ఉన్నారు. సోనియా కోలుకుంటే ప్రియాంక కూడా ఈ సమావేశాలకు హాజరవుతారని తెలుస్తోంది. కాగా, రాహుల్ గాంధీ ఈ సమావేశాలకు హాజరయ్యారు.

## ఉత్తరాదిపై మంచు దుప్పటి



చలి తీవ్రతకు ఉత్తర భారతం గజగజ వణికిపోతోంది. జమ్ము కశ్మీర్ హిమాచల్ ప్రదేశ్ ఉత్తరాఖండ్ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్‌ను మంచు దుప్పటి కప్పేసింది. ఎడతెరిపి లేకుండా మంచు వర్షం కురుస్తూనే ఉంది. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్లపై అడుగుల మేర మంచు పేరుకుపోయింది. అప్రమత్తమైన అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా రహదారులను తాత్కాలికంగా మూసివేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో మూడు జాతీయ రహదారులు సహా మొత్తం 226 రోడ్లను మూసివేశారు. ఇందులో సిమ్లాలో 123 రోడ్లు, లాహౌల్, స్పితిలో 36, కులులో 25 రోడ్లు ఉన్నాయి. 173 ట్రాన్స్‌ఫార్మర్‌లకు అంతరాయం ఏర్పడింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో తీవ్రమైన చలి పరిస్థితుల కారణంగా భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా దట్టమైన పొగమంచు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. ఇక ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో మంచు దట్టంగా కురుస్తోంది. దీంతో త్యుని-చక్రతా-ముస్సోరీ జాతీయ రహదారి, ధరణాధర్-కోటి కనసర్ రహదారి పూర్తిగా మంచుతో కప్పుకుపోయింది. జమ్ము కశ్మీర్‌లోని పలు ప్రదేశాలు చలికి అల్లాడిపోతున్నాయి. శ్రీనగర్‌లో మైనస్ 7 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ విభాగం (%×వీణ%) తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో ఇది మరో 2 నుంచి 3 డిగ్రీల వరకూ తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత



భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూశారు. తీవ్ర అనారోగ్యంతో ఇవాళ రాత్రి ఢిల్లీలోని ఎయిమ్స్ లో చేరిన ఆయన... పరిస్థితి విషమించడంతో తుది శ్వాస విడిచారు. మన్మోహన్ వయసు 92 సంవత్సరాలు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అయిన మన్మోహన్ 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు ప్రధానమంత్రిగా వ్యవహరించి యూపీఏ-1, యూపీఏ-2 ప్రభుత్వాలను నడిపించారు. 13వ భారత ప్రధానిగా వ్యవహరించిన మన్మోహన్ సింగ్... దేశంలోని గొప్ప ఆర్థికవేత్తల్లో ఒకరిగా పేరుపొందారు. దేశంలో అనేక ఆర్థిక సంస్థరణల రూపకర్తగా గుర్తింపు తెచ్చుకున్నారు. 1982-85 మధ్య కాలంలో ఆయన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ గా వ్యవహరించారు. ప్రధాని పీఠాన్ని అధిష్ఠించిన తొలి హిందూయేతర వ్యక్తి మన్మోహన్ సింగ్. 33 ఏళ్ల పాటు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగిన మన్మోహన్ సింగ్... 1998-2004 మధ్య రాజ్యసభలో విపక్ష నేతగా ఉన్నారు. 1991-96 మధ్య పీవీ నరసింహారావు హయాంలో ఆర్థికమంత్రిగా పనిచేశారు. అనేక సంస్కరణలతో (ఎల్.పి.జి) దేశ పురోగతికి బాటలు పరిచారు. 1993, 94లో ఉత్తమ ఆర్థికమంత్రిగా యూరోమనీ అవార్డు అందుకున్నారు. 2010లో ఆయనను వరల్డ్ స్టేట్స్ మన్ అవార్డు వరించింది. మన్మోహన్ యూజీసీ చైర్మన్ గానూ వ్యవహరించారు. ప్రపంచ ప్రఖ్యాత ఫోర్బ్స్ మ్యాగజైన్ అత్యంత శక్తిమంతుల జాబితాలో మన్మోహన్ కు స్థానం లభించడం విశేషం. తన సుదీర్ఘమైన కెరీర్లో ప్రణాళిక సంఘం డిప్యూటీ చైర్మన్ గానూ సేవలు అందించారు. ఆయనకు 1987లో పద్మవిభూషణ్ ప్రదానం చేశారు. 2017లో ఆయన ఇందిరాగాంధీ బహుమతి అందుకున్నారు. మన్మోహన్ సింగ్ దేశ విభజనకు ముందు పాకిస్థాన్ లో 1932 సెప్టెంబరు 26న జన్మించారు. విభజన సమయంలో ఆయన కుటుంబం భారత్ కు వచ్చేసింది. మన్మోహన్ సింగ్ కు భార్య గురుశరణ్ కౌర్, ముగ్గురు కుమార్తెలు (ఉపీందర్, దమన్, అమృత్ సింగ్) ఉన్నారు.

# రాజ్యాంగ సంస్థలు మోదీ గుప్పెట్లో!

-మొదటిపేజీ తరువాయి

నవ సత్యాగ్రహ బైఠక్ పేరుతో తాజా సమావేశాన్ని ఆ పార్టీ అధినాయకత్వం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ, ఇతర సీనియర్ నేతలు హాజరయ్యారు. అనారోగ్యం కారణంగా సోనియా గాంధీ ఈ సమావేశానికి రాలేదు. వీడియో రూపంలో తన సందేశాన్ని పంపారు. వచ్చే ఏడాది రాజకీయంగా, ఎన్నికల పరంగా అనుసరించాల్సిన వ్యూహాలపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమాలోచనలు జరిపింది.




**'ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు నమ్మకం పోతోంది'**

సీడబ్ల్యూసీ సమావేశాన్ని ఉద్దేశించి ప్రారంభ ఉపన్యాసం చేసిన ఖర్గే- రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌పై ఇటీవల కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. అమిత్ షా అంబేద్కర్‌ను అవమానించేలా మాట్లాడినప్పటికీ ప్రధాని మోదీ, ఆయన ప్రభుత్వం తప్పును ఒప్పుకునే స్థితిలో లేరని విమర్శించారు. రాజ్యాంగ నిర్మాత గౌరవం కోసం పోరాటం చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. రాజ్యాంగ సంస్థలను సైతం మోదీ సర్కారు నియంత్రిస్తోందని ఆరోపించిన ఖర్గే, అందుకు ఎన్నికల సంఘమే ఉదాహరణ అని పేర్కొన్నారు. మోదీ సర్కార్ వైఖరి కారణంగా ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతోందని ఖర్గే ఆరోపించారు.

**కష్టపడడం మాత్రమే సరిపోదు : ఖర్గే**

ఓటరు జాబితాలో పేర్లు ఇష్టారీతిన తొలగించడం, చేర్చడం., పోలింగ్ శాతం ఒక్కసారిగా పెంచడం వంటి అనేక ప్రశ్నలకు ఈసీ సంతృప్తికరమైన సమాధానం చెప్పడం లేదని మల్లికార్జున ఖర్గే విమర్శించారు. 2025లో పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్న ఖర్గే పార్టీపరంగా ఖాళీలన్నింటినీ భర్తీచేస్తామని ప్రకటించారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసేవారిని గుర్తిస్తామన్న ఆయన వారికి సముచిత ప్రాధాన్యం కల్పిస్తామన్నారు. కష్టపడి పనిచేయడం మాత్రమే సరిపోదన్న ఖర్గే సమయానుకూలంగా నిర్మాణాత్మక వ్యూహరచన, దిశానిర్దేశం కూడా అవసరమేనని పేర్కొన్నారు.

**గాంధీ హంతకులను కీర్తించారు : సోనియా గాంధీ**

సీడబ్ల్యూసీ సమావేశాన్ని ఉద్దేశించి సందేశం పంపిన మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, మహాత్మాగాంధీ ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తారని పేర్కొన్నారు. కానీ కేంద్రంలో అధికారంలో ఉన్నవారు మహాత్ముడి వారసత్వం, సిద్ధాంతాలను ప్రమాదంలో పడేశారని ఆమె ఆరోపించారు. వాటిని పరిరక్షించేందుకు కాంగ్రెస్ శ్రేణులంతా పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఆర్?ఎస్?ఎస్ వంటి సంస్థలు దేశ స్వాతంత్ర్యం కోసం ఏనాడూ పోరాడలేదన్న ఆమె మహాత్మాగాంధీని తీవ్రంగా వ్యతిరేకించాయని పేర్కొన్నారు. ఆయా సంస్థలు అప్పటి వాతావరణాన్ని కలుషితం చేయడం వల్లే గాంధీజీ హత్యకు దారితీసిందన్నారు. పైగా గాంధీ హంతకులను కీర్తించారని విమర్శించారు. ప్రస్తుతం ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు పార్టీ సంస్థాగతంగా బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# తెలంగాణలో తగ్గిపోతున్న అడవుల విస్తీర్ణం

-మొదటిపేజీ తరువాయి

నేషనల్ పార్క్ వంటి రక్షిత ప్రాంతాలకు వెలుపల ఉన్న మిగిలిన అడవులు చాలా చిన్న చెట్లతోనే కనిపిస్తున్నట్లు రిపోర్ట్ తెలిపింది. పాత అడవులు క్రమంగా కనుమరుగవుతున్న విషయాన్ని రిపోర్ట్ స్పష్టంగా ప్రస్తావించింది. అంతే కాదు తెలంగాణలోని 13,480 చదరపు కిలోమీటర్ల రేంజ్ లోని రిజర్వ్ ఫారెస్ట్‌లలో చెట్ల బెరడును తీసేసి, చెట్టు మొదలులో లోపలికి కోత పెట్టి.. దాన్ని డెడ్ వుడ్ గా మార్చే ప్రక్రియ పెరుగుతోందని రిపోర్ట్ గుర్తించింది. దీంతో అలా డెడ్ వుడ్ ను అక్రమంగా అడవి నుంచి తరలించే పని కూడా జోరుగా జరుగుతోంది. తెలంగాణలో 2021-23 మధ్యకాలంలో 100.42 చదరపు కిలోమీటర్ల అటవీ విస్తీర్ణం తగ్గింది. ఇదే నిజం అంటోంది కేంద్ర అటవీ పర్యావరణ మంత్రిత్వ శాఖ. సో ఈ లెక్కలు చూస్తే తెలంగాణ కింది నుంచి మూడో స్థానంలో నిలిచింది. అంటే అటవీ విస్తీర్ణం తగ్గడంలో టాప్ త్రీలో ఉందన్న మాట. 2021లో 21,279 చదరపు కిలోమీటర్లు ఉన్న తెలంగాణ అటవీ విస్తీర్ణం 2023 నాటికి 21,179కు తగ్గింది. ఈ తరుగుదలలో మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ తర్వాతి స్థానంలో తెలంగాణ నిలిచింది. ఓవరాల్ గా 13 జిల్లాల్లో అటవీవిస్తీర్ణం తగ్గింది. ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా 115.50 చదరపు కిలోమీటర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 95.55, నిర్మల్ జిల్లాలో 45.37 చదరపు కిలోమీటర్ల మేర అటవీ విస్తీర్ణం తగ్గింది. అయితే జగిత్యాల జిల్లాలో 54.70 చదరపు కిలోమీటర్లు, నాగర్‌కర్నూల్ జిల్లాలో 50.33, మంచిర్యాల జిల్లాలో 34.96 చదరపు కిలోమీటర్లు మేర పరిధి పెరిగింది. అయితే అక్కడన్నీ యంగ్ ట్రీస్ మాత్రమే ఉన్నాయి.ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా శాటిలైట్ రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీ, అలాగే ఫీల్డ్ సర్వేల ద్వారా ఈ అటవీ విస్తీర్ణాలను లెక్కిస్తుంటుంది. రాష్ట్ర మొత్తం భూభాగంలో అటవీ విస్తీర్ణం 22.03% గా నమోదైంది. జాతీయ సగటు 25.17 శాతంతో పోలిస్తే ఇది తక్కువే. అటు అటవీ అగ్నిప్రమాదాల్లో తెలంగాణ దేశంలో ఏడో స్థానంలో నిలిచింది. 2023 నవంబర్ నుంచి 2024 జూన్ మధ్యలో రాష్ట్రంలో 13,479 కార్చిచ్చులు చోటుచేసుకున్నాయి. దేశవ్యాప్తంగా పరిశీలిస్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎనిమిది, ములుగు తొమ్మిదో స్థానంలో నిలిచాయి. భద్రాద్రి జిల్లాలో 2,600, ములుగు జిల్లాలో 2,597 అగ్నిప్రమాదాలు చోటుచేసుకున్నాయి.ఫారెస్ట్‌లలో 3,308 చదరపు కిలోమీటర్లలో 10 సెంటీమీటర్ల కంటే తక్కువ మందం ఉన్న చెట్లు ఉన్నాయని, 8,608 చదరపు కిలోమీటర్లలో 20 సెంటీమీటర్ల వ్యాసం కలిగిన కొంచెం పెద్ద చెట్లు ఉన్నాయని, 3,048 చదరపు కిలోమీటర్లలో 30 సెంటీమీటర్ల వరకు వ్యాసం కలిగిన చెట్లు ఉన్నాయని ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ పేర్కొంది. ఈ అడవుల్లో 454 చదరపు కిలోమీటర్లు మాత్రమే 30 సెంటీమీటర్ల కంటే ఎక్కువ మందం కలిగిన చెట్లున్నాయి. సో ఈ లెక్కలు చూస్తే చాలు తెలంగాణలో అడవులు ఏ రేంజ్ లో తగ్గిపోతున్నాయో చెప్పడానికి.తెలంగాణలో అడవుల నష్టానికి ప్రకృతి విపత్తులు, కార్చిచ్చుల కారణం చాలా తక్కువే. అక్రమంగా నరికేయడంతోనే ఎక్కువ నష్టం జరుగుతోందన్నది క్లారిటీ వస్తోంది. చాలా వరకు ప్రాంతాల్లో చెట్లు నేలమట్టమైనట్లు రిపోర్ట్ చెబుతోంది. కొమ్మలు కొట్టేయడం, చెట్ల మొదళ్లలో గాట్లు పెట్టడం, ఇవన్నీ ఉన్నాయి. యూకలిప్టస్ తోటలను నరికివేయడం, అటవీ నివాసితులకు భూ కేటాయింపులను సులభతరం చేసిన ఖీూఈఖీ చట్టం అమలుతో అటవీ విస్తీర్ణం తగ్గిందన్న వాదనను అటవీ అధికారులు వినిపిస్తున్నారు. సరే ఇవన్నీ ఒక లెక్క. ఓవరాల్ గా చూస్తే మరో సమస్య ప్రధానంగా కనిపిస్తోంది. పునరుత్పత్తి సరిగా లేకపోవడం సమస్యలను పెంచింది. అంటే అటవీ విస్తీర్ణాన్ని పెంచడం కోసం గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న చర్యలు పెద్దగా వర్కవుట్ కాలేదన్నది తాజా రిపోర్ట్ చూస్తే అర్థమవుతోంది.. 2015-16లో బడ్జెట్ లో హరితహారానికి 193 కోట్లు కేటాయిస్తే, 132 కోట్లు రిలీజ్ చేశారు. అందులో 130 కోట్లు ఖర్చు చేశారు. 2016-17లో 155 కోట్లు బ డ్జెట్ లో పెడితే, 155 కోట్లు రిలీజ్ చేయగా, 149 కోట్లు ఖర్చు చేశారు. మొదట్లో కొంత వరకు కరెక్ట్ గా డీల్ చేసినా రాను రాను కథ మార్చేశారు. 2021-22లో 150 కోట్లు బడ్జెట్ లో పెట్టగా, 77 కోట్ల రూపాయలు మాత్రమే రిలీజ్ చేశారు. అందులోనూ 52 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఇక 2022-23 చూస్తే 150 కోట్లు బడ్జెట్ లో పెట్టగా, 73 కోట్లు రిలీజ్ చేశారు. 49 కోట్లు ఖర్చు చేసినట్లు చూపించారు. సో లెక్కలు సరిగా లేవు. హరితహారం పనులూ అలాగే ఉన్నాయి. అందుకే తెలంగాణ అడవులకు ఈ గతి పట్టిందన్న విమర్శలు పెరుగుతున్నాయి.హరితహారం మొక్కలు నాటే కార్యక్రమం అభాసుపాలైంది. ప్రతి ఏటా లక్షల మొక్కలు నాటుతున్నట్లు కాగితాలపై చూపించి.. వాటిల్లో ఎన్ని మొక్కలు బతికున్నాయనే వివరాలు మాత్రం పక్కాగా చెప్పలేకపోయారు. ఏటా ఇదే జరిగింది. 9 సీజన్లుగా చేపట్టిన ఈ ప్రోగ్రామ్ ను సీరియస్ గా తీసుకోలేకపోయారు. గతేడాది కేసీఆర్ ప్రభుత్వం 6.37 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకుంది. నర్సరీల్లో మొక్కల పెంపకంతో పాటు, అవసరమైన స్థలాలు గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. కానీ ఏం లాభం? తెలంగాణ గ్రీన్ కవర్ చాలా దారుణంగా దెబ్బతిన్నది.2015 నుంచి 2022 వరకు నిర్వహించిన 8 విడతల హరితహారం కార్యక్రమాల్లో సుమారు 236.54 కోట్ల మొక్కలు నాటినట్లు లెక్కలు చెబుతున్నాయి. ఇందుకోసం ప్రభుత్వం సుమారు 6 వేల కోట్ల దాకా ఖర్చు చేసింది. ఏటికేడు హరితహారం యాక్షన్ ప్లాన్ లో నాటి ప్రభుత్వం మార్పులు తీసుకొచ్చినా సీరియస్ నెస్ లేక వర్కవుట్ కాలేదంటున్నారు. ఆరో విడతలో మియావాకీ పద్ధతిని ఫాలో అయ్యారు. అప్పటికే రాష్ట్రంలో మొక్కలు నాటేందుకు ప్రభుత్వ, ప్రైవేటు స్థలాల కొరత తీవ్రంగా ఉండడంతో తక్కువ స్థలంలో ఎక్కువ మొక్కలు నాటాలనే ఉద్దేశంతో జపాన్ పద్ధతిని తీసుకొచ్చారు. స్వదేశీ చెట్ల ద్వారా దేశీయ అడవులను పునర్నిర్మించాలనుకున్నారు.కానీ మియావాకీ పద్ధతి అన్ని జిల్లాల్లో సక్సెస్ కాలేకపోయింది. ఆ తర్వాత ఉపాధి హామీ స్కీం కింద ప్రతి గ్రామంలో ప్రభుత్వ స్థలాలు గుర్తించి పల్లె ప్రకృతి వనాలు, బృహత్ ప్రకృతి వనాలు ఏర్పాటు చేయాలనే టార్గెట్ పెట్టింది. కానీ, గ్రామాల్లో, పట్టణాల్లో స్థలాలు లేకపోవడంతో ఎక్కడో ఊరికి దూరంగా రెండు, మూడు కిలోమీటర్ల దూరంలో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేశారు. ఇప్పుడవి కూడా కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది. బృహత్ ప్రకృతి వనాల లక్ష్యాన్ని కూడా పూర్తి స్థాయిలో సాధించలేకపోయారు. హరితహారం కొనసాగించాలనే పట్టుదలతో జాతీయ, రాష్ట్ర హైవేల పక్కన, రూరల్ ఏరియా రోడ్ల పక్కన స్థలాలు, ఇరిగేషన్ ల్యాండ్స్ లోనూ నాటారు. మొక్కలు నాటినప్పుడు ఉన్న శ్రద్ధ అవి పెరిగి పెద్దవి అవడంలో తీసుకోకపోవడం, పర్యవేక్షణ లేకపోవడంతో చాలా వరకు మొక్కలు చనిపోయాయి. కోతుల ఆహార వనాల పేరుతో ఒకే చోట పెద్ద ఎత్తున నాటిన పండ్ల మొక్కల జాడ కూడా ఇప్పుడు లేదు. అన్ని ల్యాండ్స్ లో మొక్కలు నాటేశామని కొత్త జాగాలు లేవని అధికారులు చెబుతూ వచ్చారు. మొక్కలు నాటేందుకూ జాగా లేకపోతే తెలంగాణలో అటవీ విస్తీర్ణం ఎందుకు తగ్గినట్లు.. అన్నది హాట్ టాపిక్ గా మారింది.తెలంగాణలో అడవులకు ఈ పరిస్థితి రావడానికి కారణం గత కేసీఆర్ హయాంలో చిత్తశుద్ధి చూపకపోవడమే. గత ప్రభుత్వం మొక్కల పర్యవేక్షణకు అవసరమైన నిధులు సకాలంలో ఇవ్వలేకపోవడం వల్లే చాలా వరకు చనిపోయాయని, దాంతో నాటినే చోటే మళ్లీ మొక్కలు నాటాల్సి వచ్చిందన్న వాదనలు గతంలోనే వినిపించాయి. ఎందుకంటే 9 విడతల్లో కలిపి ఖర్చు చేసింది 727 కోట్లుగానే ఉన్నట్లు ఆర్టీఐ ద్వారా రిప్లై వచ్చింది. బడ్జెట్ కేటాయింపులు, రిలీజ్ చేసిన నిధులు పక్కన పెడితే హరితహారానికి ఖర్చు చేసిందే అసలైన లెక్క. ఆ ఖర్చులోనే మొక్కలు కొనడం, నర్సరీల్లో పెంచడం, నాటడం వరకే. ఆ తర్వాత వాటి ఆలనా పాలనా చూసేదెవరు? మరి ఈ లెక్కన హరితహారం ఫెయిల్ అవడంతోనే ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ 2023లో అటవీ విస్తీర్ణం తగ్గిన రాష్ట్రాల్లో టాప్ త్రీలో తెలంగాణ ఉన్న పరిస్థితి.

# ఆసరా పెంపు ఎప్పుడూ...

**హైదరాబాద్ :** ఆ అవ్వ అడుగుతంది.. పింఛన్ పెంపు ఇంకెప్పుడని. మూడు చక్రాల అన్న ధీనంగా చూస్తున్నడు.. నెలానెలా వచ్చే 'ఆసరా' పెంపు కోసం. బీడీలు చుట్టే సోదరి నిరీక్షిస్తోంది.. హస్తం పార్టీ హామీ నెరవేరేదెప్పుడో అని.. ఇక నిరుపేద బతుకులు గూడు కోసం ఏడాదిగా నిరీక్షిస్తున్నారు. వీళ్లే కాదు.. రూ.2,500 నగదు తమకెప్పుడిస్తరని ఆడపడుచులు ఊరూరా ఎదురుచూస్తున్నారు. వీరంతా రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామీ అమలు కోసం పడిగాపులు కాస్తున్న వారే..కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చి ఏడాది దాటింది. ఎన్నికల ముందు ఆ పార్టీ ఊరూరా ప్రచారం చేపట్టింది. అధిష్టానంను రప్పించి హామీలను గుప్పించింది. స్వయంగా రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ ఆరు గ్యారెంటీలకు తమ హామీ అంటూ అభయం అందించారు. పవర్‌లోకి రాగానే మహాలక్ష్మి, రైతు భరోసా, యువ వికాసం, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, చేయూత అందిస్తామన్నారు. రాష్ట్ర నేతలు సైతం ఇంటింటికీ వెళ్లి బ్రోచర్లు అందిస్తూ ఓట్లను అభ్యర్థించారు. గత ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తో, హస్తం పార్టీ ఇస్తున్న హామీలను నమ్మో జనం మూడు రంగులకు జై కొట్టారు. రేవంత్ సర్కారు కొలువు తీరింది. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి తెచ్చింది. మిగతా హామీలు కూడా త్వరగానే నెరవేరుతాయని అంతా భావించారు. అయితే ఏడాది కాలంలో రైతు రుణమాఫీ, రూ.500లకు సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత గృహ విద్యుత్ వంటివి మాత్రమే అమల్లోకి వచ్చాయి. మెజార్టీ లబ్ధిదారులు ఉండే ఆసరా పింఛన్ పెంపు, నిరుద్యోగ భృతి, ఆడపడుచులకు ఆర్థిక సాయం వంటివి ఇంకా షురూ కాలేదు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వే ప్రస్తుతం నడుస్తోంది. అయితే సొంత జాగా ఉన్న వారికే తొలిప్రాధాన్యం అంటూ సర్కారు పేర్కొంటున్న నేపథ్యంలో స్థలం లేని నిరుపేదలకు నిరీక్షణే మిగలనుందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు అన్నదాతలు చాలా మంది రుణమాఫీ కాక సర్కారుపై విమర్శలు గుప్పిస్తుండగా.. రైతు భరోసా ఇంకెప్పుడో అంటూ మిగతా వారు నిట్టూరుస్తున్నారు. ఇక సర్కారు నుంచి వినిపించే మాట మరో రకంగా ఉంది. ఆరు..నూరైనా అన్ని హామీలు నెరవేనుస్తామంటోంది. తమది 'గరీబీ హఠావో నినాదం' ఇచ్చిన పార్టీ అని చెబుతోంది. సంక్షేమం, అభివృద్ధి తమకు రెండు కళ్లు అంటూ పేర్కొంటోంది. గత సర్కారు చేసిన ఆరు లక్షల కోట్ల అప్పుల వల్లే ఆలస్యమవుతోంది అంటోంది. నిండుకున్న ఖాజానా నిత్యం కనిపిస్తున్నా అప్పులకు వడ్డీలు కడుతూనే ఒక్కో హామీని ప్రాధాన్యతా క్రమంలో నెరవేరుస్తున్నామని స్పష్టం చేస్తోంది. ఈ 'ఇందిరమ్మ రాజ్యం'లో ప్రతీ నిరుపేద మొములో చిరునవ్వు చూడడమే తమ లక్ష్యమంటోంది. అయితే ఓ వైపు అప్పులు.. మరో వైపు హామీలు..

## రేవంత్ రెడ్డి ప్రతిపాదనకు ఏకగ్రీవ ఆమోదం

జనగణనలో కులగణన కూడా చేయాలన్న తెలంగాణ సీఎం, కాంగ్రెస్ నేత రేవంత్ రెడ్డి ప్రతిపాదనకు సీడబ్ల్యూసీ (కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ) ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. కర్ణాటకలోని బెలగావిలో సీడబ్ల్యూసీ సమావేశం జరిగింది. తెలంగాణ నుంచి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. సీడబ్ల్యూసీ సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... త్వరలో పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశం ఉందని, జనాభా ప్రాతిపదికన జరిగితే కనుక దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల తగ్గుదల ఉంటుందన్నారు. అప్పుడు దక్షిణాది నష్టపోయే అవకాశాలు ఉంటాయన్నారు. ఈ విషయంపై ఏఐసీసీ వ్యూహాత్మకంగా ఆలోచన చేయాలన్నారు. నియోజకవర్గాల పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా చూడాలని కోరారు. చట్టసభల్లో మహిళా బిల్లును కాంగ్రెస్ హయాంలోనే తీసుకొచ్చామని, ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లాలన్నారు. మహిళా బిల్లుతో బీజేపీ తమకు అనుకూలంగా రిజర్వేషన్లు చేసుకునే అవకాశాలు ఉంటాయని, ఈ విషయంలో పార్టీ జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. తెలంగాణలోని కులగణన దేశానికే మార్గదర్శకంగా నిలిచిందన్నారు. వచ్చే ఏడాది కేంద్రం చేయనున్న జనగణనలో కులగణన కూడా ఉండాలని, ఈ దిశగా కాంగ్రెస్ డిమాండ్ చేసి పోరాటం చేయాలన్నారు. ఇందుకు అనుగుణంగా సీడబ్ల్యూసీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని సూచించారు.

## నిబంధనల రైతు భరోసా!

-మొదటిపేజీ తరువాయి



యూనిట్‌గా తీసుకొని గరిష్టంగా ఏడెకరాల వరకే రైతుబంధు పరిమితం చేసి.. అంతవరకే రైతు భరోసా ఇచ్చేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. అందుకోసం ప్రభుత్వం ప్రణాళికలను సైతం సిద్ధం చేస్తోంది. రైతుబంధు పథకం కింద ప్రభుత్వం ఎకరానికి రూ.5 వేల చొప్పున సాగుకు పెట్టుబడి సాయం అందిస్తుంది. రెండు పంటలకు కలిపి.. ఖరీఫ్, రబీ సీజన్‌లకు ఎకరానికి రూ. 5000 చొప్పున రెండు సీజన్లకు కలిపి రూ. 10,000 పెట్టుబడిగా ఇవ్వనుంది. ఈ మొత్తాన్ని రైతులకు చెక్కుల రూపంలో ఇస్తున్నారు.

**తొలుత ఈ పథకం..**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అంటే.. ఈ పథకం ప్రారంభం సమయంలో.. 2018-19 సంవత్సరంలో ఎకరానికి రూ. 4 వేల చొప్పున రెండు పంటల కోసం రెండు విడతల్లో ప్రతి రైతుకు రూ.8 వేల చొప్పున ప్రభుత్వం అందజేసింది. అయితే 2019-20 ఆర్థిక సంవత్సరం నాటి నుంచి ఈ పంట పెట్టుబడి సాయాన్ని ఎకరాకు రూ.4 వేల నుంచి రూ.5 వేలకు పెంచిన విషయం విధితమే.

**రేవంత్ అధికారంలోకి వచ్చిన అనంతరం..**

రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది కొలువు తీరింది. ఈ క్రమంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన రైతు బంధు పథకాన్ని రైతు భరోసాగా మార్చింది. అలాగే ఈ పథకంలో మార్పులు చేర్పులకు శ్రీకారం చుట్టింది. అందులోభాగంగా.. అర్హులైన రైతులకు మాత్రమే ఈ పథకం ద్వారా సాయం అందించాలనే లక్ష్యంతో.. సాగు భూములకు సంబంధించిన సమగ్ర నివేదికలను జిల్లా అధికారుల నుంచి సేకరించాలని ఆదేశించింది. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు పథకంలో నగదును .. పొడిగింపు భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, రోడ్ల రూపంలో దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి.

**వారికి ఈ పథకం వర్తించదు..**

ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వం సాగు భూములకు మాత్రమే వర్తింప చేయాలని నిర్ణయించింది. ఆ క్రమంలో బీడు భూములు, కొండ ప్రాంతాలు, ఫామ్ హౌస్‌లు ఈ పథకానికి అనర్హమని ప్రకటించింది. ఇక సాగు భూములు కచ్చితంగా గుర్తించేందుకు శాటిలైట్ ఇన్ఫర్మేషన్ వినియోగంపై సైతం ప్రభుత్వం దృష్టి సారించింది. దీంతో సర్వే నెంబర్ల ఆధారంగా భూమి హక్కు దారుల వివరాలను గుర్తిస్తోంది. దాంతో ప్రస్తుత డేటా ప్రకారం.. రాష్ట్రంలోని 13 శాతం రైతుల వద్దే 10 ఎకారలకు పైగా భూములున్నట్లు గుర్తించింది. 10 ఎకరాల పరిమితి వరకు రైతు భరోసా పథకం లబ్దిపై అందించాలనే ప్రతిపాదనపై ప్రభుత్వం గతంలో చర్చించింది. కానీ 7 ఏకరాలు వరకు ఉన్న రైతులకు ఈ రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది.

**డిప్యూటీ సీఎం భట్టి సారథ్యంలో..**

రైతులకు ప్రతి ఏటా రెండు విడతలుగా రూ.7500 సాయం అందించడానికి సంక్రాంతి నాటికి ఈ పథకం ప్రారంభించాలని సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దీని అమలుకు సంబంధించి.. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సారథ్యంలో ఉప సంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం విధితమే.

## సీసీ కెమెరాల మధ్యే ఇంటర్ ప్రాక్టికల్స్



**హైదరాబాద్ :** తెలంగాణ ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ పరీక్షల ఇటీవల విడుదలైన సంగతి తెలిసిందే. ఈ షెడ్యూల్ ప్రకారం వచ్చే ఏడాది మార్చి 5 నుంచి 15 వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. ఇక ఫిబ్రవరి 3 నుంచి 22వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి. అయితే ఈసారి ఇంటర్ ప్రాక్టికల్స్ సీసీ కెమెరాల నిఘా నీడలో నిర్వహించాలని ఇంటర్‌బోర్డు నిర్ణయించింది. ఇప్పటివరకు విద్యార్థులకు వచ్చిన మార్కులను ఇంటర్ బోర్డు పోర్టల్‌లో నమోదుచేసేటప్పుడు మాత్రమే సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరిగేది. కానీ ఈసారి ప్రాక్టికల్స్ నిర్వహించే సుమారు 900 ల్యాబ్‌లలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య స్పష్టం చేశారు.రాష్ట్రంలో చాలా ప్రైవేటు, కార్పొరేటు కాలేజీలు ప్రాక్టికల్స్ చేయించకుండానే అధిక శాతం మంది విద్యార్థులకు పూర్తి మార్కులు ఇస్తున్నాయి. ఈ విషయాలు బయటకు రాకుండా ఆయా కాలేజీల యాజమాన్యాలు అధికారులను ప్రలోభపెట్టి మచ్చిక చేసుకుంటున్నారనే ఆరోపణలు సైతం వస్తున్నాయి. ఇలాంటి వాటికి చెక్ పెట్టేందుకు ఇంటర్ బోర్డు సీసీ కెమెరాల నీడలో ప్రాక్టికల్స్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తుంది.అలాగే ఇంటర్ పరీక్షల నిర్వహణలో కూడా పలుమార్పులు చేయనున్నారు. ఈసారి కొత్తగా ప్రశ్నపత్రాలపై క్యూఆర్ కోడ్‌తోపాటు సీరియల్ నంబరును సైతం ముద్రించనున్నారు. ఒకవేళ ఏదైనా పరీక్ష కేంద్రం నుంచి పేపర్ లీకైతే ఆ సీరియల్ నంబరు ఆధారంగా వెంటనే ఏ పరీక్ష కేంద్రం నుంచి పేపర్ లీకైందో గుర్తించేందుకు వీలుగా క్యూఆర్ కోడ్‌లో వివరాలు పొందుపరచనున్నారు. అలాగే ప్రశ్నపత్రాలు తడవకుండా ఈసారి బండిళ్లను లోడెన్సిటీ పాలీఇథలిన్ (ఎల్‌డీపీఈ) బ్యాగుల్లో పంపించనున్నారు. ఒకవేళ వాటిని మధ్యలో విప్పితే మళ్లీ అతకవు. దీంతో లీకైనట్లు గుర్తించవచ్చు. గతంలో ఇంటర్ హాల్‌టికెట్లను వారం, పది రోజులు ముందుగా విడుదల చేసేవారు. ఈసారి 4 వారాల ముందుగా జారీ చేయనున్నారు. అంటే ఫిబ్రవరి తొలి వారంలోనే హాల్‌టికెట్లు జారీ చేసే అవకాశం ఉంది. ఈ మేరకు విద్యార్థుల మొబైల్ నంబర్లుకు మెజేస్ కూడా అందుతుంది. అందుకు విద్యార్థుల నుంచి రెండేసి ఫోన్ నంబర్లు తీసుకొని, రెండింటికీ మెసేజ్‌లు పంపనున్నారు. ఏదైనా సమస్య వస్తే విద్యార్థులు ఫోన్లు చేసేందుకు వీలుగా హాల్‌టికెట్లపై హైదరాబాద్ ఇంటర్‌బోర్డు కార్యాలయంలో ఉండే పరీక్షల కంట్రోలర్‌తోపాటు ఆయా జిల్లాల ఇంటర్ విద్యాధికారు (డీఐఈఓ)ల మొబైల్ నంబర్లు పంపించనున్నారు

# దేశసమైక్యతా ప్రతీక జాతీయగీతం

భారత జాతీయ గీతమైన జనగణమన 1911లోరవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన, మొదటిసారి పాడిన గీతాన్ని 1911 డిసెంబర్ 27 న కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో మొదటిసారిగా పాడారు. జనగణమన భారత జాతీయగీతం. నోబెల్ బహుమతి గ్రహీత, రవీంద్రనాథ్ టాగోర్ రాసిన బెంగాలీ గీతంలోని మొదటి భాగం ఇది. భారత జాతీయ గీతం సంస్కృత పద భూయిష్టమైన బెంగాలీ భాషలో ఉంది. 1912 జనవరిలో ఈ గీతాన్ని "తత్వభోదిని" అనే పత్రిక "భారత విధాత" అనే పేరుతో ప్రచురించింది. 1950 జనవరి 24 న జాతీయగీతంగా రాజ్యాంగ సభ స్వీకరించింది. ఈ గీతానికి సంగీత బాణీ కూడా ముందుగా ఠాగూర్ సృష్టించారు. బాణీ కనుగుణంగా ఈ గీతాలాపన చేసేందుకు 52 సెకండ్లు పడుతుంది. అప్పుడ ప్పుడు మొదటి, చివరి పాదాలను మాత్రమే పాడే పద్ధతి కూడా ఉంది. దీనికి 20 సెకండ్లు పడుతుంది. భారతదేశ జాతీయగీతం 'జనగణమన' గీతాన్ని విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ నిజానికి 1911లోనే రాశారు. అదే ఏడాది డిసెంబర్ 27న కోల్‌కతాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావే శాలలో దానిని ఆలపించారు. ఆ తర్వాత కూడా జాతీయోద్యమం నేపథ్యంలో ఆ గీతాన్ని అనేక సార్లు, అనేక వేదికల మీద ఆలపించారు. అయితే ఇప్పుడు మనం వినే ట్యూన్‌లో కాకుండా, నిర్దిష్టమైన స్వర కల్పన లేకుండా, ఎవరికి నచ్చిన రాగంలో వాళ్లు పాడుకునే వారు. జనగణ మనకు ఆ స్వరాన్ని కట్టింది ఒక ఐరిష్ జాతీయు రాలైతే... దానికి వేదికైంది చిత్తూరు జిల్లా మదనపల్లె అనే విషయం చాలా మందికి తెలియని తెలియదు. భారత స్వాతంత్రో ద్యమాన్ని బలపరిచిన డాక్టర్ అనీబిసెంట్ మదన పల్లెలో థియోసాఫికల్ కాలేజీని స్థాపిం చారు. ఐరిష్ జాతీయుడైన ప్రముఖ విద్యావేత్త జేమ్స్ హెన్రీ కజిన్స్ దాని ప్రిన్సిపాల్‌గా ఉండేవారు. లండన్ మ్యూజిక్ కాలేజీలో చదువుకున్న ఆయన భార్య మార్గరెట్ కజిన్స్ అక్కడ సంగీతాన్ని నేర్పించేవారు. 1919లో దక్షిణ భారతదేశ పర్యటనలో ఉన్న రవీంద్రనాథ్ ఠాగూర్ ఒకరోజు బెంగళూరు చేరుకున్నారు. అక్కడ ఉన్నప్పుడే ఆయనకు మదనపల్లె వాతా వరణం, జేమ్స్ కజిన్స్ కవిత్వం అంటే చాలా ఇష్టమైన ఠాగూర్, కజిన్స్ అక్కడే ఉన్న విషయం తెలుసుకుని,ఆయన విశ్రాంతి కోసం మదనపల్లెలోని థియోసా ఫికల్ కాలేజీ చేరు కున్నారు. ఠాగూర్‌కు ప్రశాంత వాతావరణం కలిగిన థియో సాఫికల్ కాలేజీలో ప్రతి బుధవారం భోజనాల తర్వాత విద్యార్థులంతా కలిసి పాటలు పాడేవాళ్లు. ఆ సమయంలో అక్కడే ఉన్న ఠాగూర్, ఒక కార్యక్రమంలో పాల్గొని, ఆ సందర్భంగా ఆయన స్వయంగా తన గొంతుకతో జనగణ మన ఆలపించారు. ఠాగూర్ కంఠస్వరం నుంచి వెలువడిన ఆ పాటకు విద్యార్థులంతా గొంతు కలిపారు. మార్గరేట్ కజిన్స్ కూడా ఆ సమయంలో అక్కడే ఉండి, పాటలోని దేశభక్తిని, జాతీయ భావాన్ని గమనించారు. కానీ అప్పటికి జనగణమనను ఎవరికి వారే తోచిన రీతిలో పాడుకునే వారు. ఎవరూ రాగయుక్తంగా పాడ లేదు. కనుక దానికి తానే స్వరబద్ధం చేయాలని నిర్ణయించుకున్నారు. తెల్లవారి ఆమె ఠాగూర్ ను కలిసి జనగణమనను స్వరబద్ధం చేయాలన్న తన కోరికను వెలిబుచ్చారు. దీనికి అంగీకరించిన ఠాగూర్, ఆమెకు ఆ పాట అర్థాన్ని వివరించారు. దానికి స్వరం ఎలా ఉంటే బాగుంటుందో సూచించారు. తర్వాత మార్గరేట్ కజిన్స్ తన విద్యార్థినుల సహాయంతో ప్రతి పదానికి అర్థం తెలుసుకుంటూ దానికి బాణీ సమకూర్చారు.తర్వాత ఠాగూర్‌కు తాను కట్టిన స్వరాన్ని వినిపించారు. కొన్ని చిన్న చిన్న సంగీత పరికరాలతో విద్యార్థులు రాగయుక్తంగా పాడిన జనగణమన గీతాన్ని విన్న ఠాగూర్ ఆమెను ఎంతగానో అభినందించారు. బెంగాలీలో పుట్టిన జనగణ మన గీతం మదనపల్లెలో స్వరాన్ని సమకూర్చు కున్నది. రవీంద్రనాథ్ ఠాగూర్ మదనపల్లెలో ఉన్న సమయంలోనే ఒక ఉదయాన థియోసాఫికల్ కాలేజీ ప్రాంగణం లోని చెట్టుకింద కుర్చుని జనగణమనను ఆంగ్లం లోనికి అనువదించారు కూడా. ఆ తర్వాత దానిని తన అందమైన చేతిరాతతో రాయడమే కాకుండా, కింది భాగంలో దాని పేరు 'మార్నింగ్ సాంగ్ ఆఫ్ ఇండియా' అని రాశారు. దాని కింద ఫిబ్రవరి 28, 1919 అని రాసి, సంతకం చేసి, మార్గరేట్ కజిన్స్‌కు బహుమానంగా ఇచ్చారు. మదనపల్లె కాలేజీ వదిలివెళ్లే ముందు ఠాగూర్ దానిని 'దక్షిణ భారతదేశపు శాంతినికేతన్' అని కీర్తించారు.



నిజానికి జనగణమన దేశభక్తి గేయం. 'జన గణ మన' ఇక నుంచి మన కొత్త గణతంత్ర రాజ్యానికి జాతీయ గీతమని, దీన్ని అంతా గౌరవించి ఆదరించాలని 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ఓ ప్రకటన చేశారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో మహోన్నత పాత్ర పోషించిన 'వందేమాతరం' గీతాన్ని కూడా జనగణమనతో సమానంగా గౌరవించి ఆదరించాలి" అని ఆ రోజున రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. భారతదేశ రాజ్యాంగం ఆర్టికల్ 51ఏలో ఈ గీతాన్ని గౌరవించా లంటూ ప్రజలకు విజ్ఞప్తి చేసిన ప్రస్తావన కనిపిస్తుంది. "ప్రతి పౌరుడు రాజ్యాంగానికి కట్టుబడి ఉండాలి. జాతీయ పతాకం, జాతీయ గీతం వంటి రాజ్యాంగ ఆదర్శాలు, లక్ష్యాలు, సంస్థలను గౌరవించాలి" అని ఈ చట్టం పేర్కొంటున్నది. ప్రార్ధనగా, కృతజ్ఞతగా పరిచే 52 సెకన్ల ఈ చిన్న గీతానికి ఉన్నంత గుర్తింపు, భారత దేశంలో, ప్రపంచంలో కూడా మరే గీతానికీ లేదు. మన జాతీయ గీతం దేశసమైక్యతకు సరైన ప్రతీకగా నిలిచింది. జాతీయ గీతం, జాతీయ పతాకం పట్ల గౌరవం, ప్రేమాభిమానాలు ప్రదర్శించడ మంటే మాతృభూమిని గౌరవించుకోవడమే అవుతుంది. ఇది ప్రతి ఒక్కరిలో దేశభక్తిని, జాతీయ భావాన్ని నింపడానికి ఉపకరిస్తుంది. జనగణమన పాడినప్పుడు దాని అర్థాన్ని కూడా ఒక్కసారి మననం చేసుకోవాలి. దాని నేపథ్యాన్ని, అర్థాన్ని, ప్రాధాన్యతను గుర్తించి, తర్వాత తరం వారికి చేర్చాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

# టీకాల అవిష్కరణకు ఆద్యుడు

ఆంత్రాక్స్, రబీస్ తదితర వ్యాధులకు మందులను కనిపెట్టడంలో మూలపురుషుడై అవిరళ కృషి సల్పిన సూక్ష్మజీవ శాస్త్రవేత్త లూయీ పాశ్చర్. 19 వ శతాబ్దంలో గాలి సోకడం వల్ల అంటువ్యాధులు వస్తాయని నమ్మేవారు. గాలిలో రోగకారక క్రిములని మోసుకొచ్చే వస్తువుల వల్ల అంటు వ్యాధులు కలుగు తాయని అప్పుడు ఎవరికీ తెలీదు. సొంత కుంటుంబంలో జరిగిన విషాద సంఘటనలు, పాశ్చర్ తన పరిశోధనలను కలరా, మశూచి వ్యాధులకు మూలమైన వ్యాధి కారకాలను కనుగొనే దిశలో కొనసాగేట్టు చేశాయి. నేడు మనం చిన్న పిల్లలకు కలరా, మశూచి, పోలియో రాకుండా ముందుగానే వేయిస్తున్న 'టీకాలు' ఆ మహానుభావుని ఆలోచనే. వ్యాధి వచ్చినప్పటి కంటే రాకుండా తీసుకోనే జాగ్రత్తే మేలని ముందుగా "వ్యాక్సి నేషన్" ద్వారా వ్యాధులను రాకుండా ముందుగానే కట్టడి చేయవచ్చని సూచించాడు. అంతేకాదు వ్యాధి సోకినా దానిని నియంత్రించి, రూపుమాపే మందులను కూడా కనుగొనేందుకు మార్గం చూపించాడు. పాశ్చర్ తన ప్రయోగాలను ఉపయోగించి సూక్ష్మజీవులు వ్యాపానికి ఇతర సూక్ష్మజీవుల నుండి ఉత్పత్తి అవుతాయని, ఊరికే గాలిలోంచి ఊడిపడవని నిరూపించాడు. నేడు లక్షలాది అంటు రోగాలను తగ్గించేందుకు మన ఆధునిక వైద్యశాస్త్ర రంగంలో మందులున్నాయి. దానికి ఎంతో కృషి సల్పిన, నేటికీ నిత్యం శ్రమిస్తున్న ఎంతో మంది సూక్ష్మ జీవశాస్త్రవేత్తలకు లూయీ పాశ్చర్ వంటి వారు ఏర్పరిచిన శాస్త్రీయ విధానమే మూలాధారం. లూయీ పాశ్చర్ (డిసెంబరు 27, 1822 %-% సెప్టెంబరు 28, 1895) ప్రముఖ ఫ్రెంచి జీవ శాస్త్రవేత్త. వ్యాధులకు కారణం సూక్ష్మక్రిములను కనుగొని రోగ నివారణకు పాశ్చర్ బాటలు వేశారు. టీకాల అవిష్కారానికి ఇతడు ఆద్యుడు. మొదటి సారిగా రేబీస్ వ్యాధి కోసం టీకాను తయారుచేశాడు. రాబర్ట్ కోచ్, ఫెర్డినాండ్ కాన్హో పాటు జీవశాస్త్ర వ్యవస్థాపక త్రయంలో ఒకరు. పాలు ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టే పద్ధతిని ప్రవేశ పెట్టిన వ్యక్తిగా సుపరిచితుడు. ఈ పద్ధతిని నేడు "పాశ్చరైజేషన్" అంటారు. కొన్ని ప్రాణాంతక వ్యాధులకు సూక్ష్మక్రిములు కారణాలన్న విషయాన్ని నిరూపించాడు. పాశ్చర్ కొన్ని అద్భుత ప్రయోగాలు చేసి సూక్ష్మ జీవులు ఒకదాన్నుండి ఒకటి పుడతాయని, గాల్లోంచి ఊడి పడవని నిరూపించాడు. ఆయన ప్రతిపాదించిన రోగకారక క్రిమి సిద్ధాంతం (%+వజీవ 'ప్రవశీలీ శీట ఎఅంయుంవ%) వైద్య శాస్త్రంలో ఒక విప్లవాత్మకమైన భావనగా చెప్పుకోవచ్చు. అంతేకాక ఆయన వ్యాధి యొక్క వ్యాప్తిని అరికట్టేందుకు ఆస్పత్రులలో చేతులు కడుక్కోవడం వంటి పరిశుభ్రతా పరమైన పద్ధతులు ప్రవేశ పెట్టాడు. పాశ్చర్ అత్యంత సునిశితమైన, క్రమబద్ధమైన ప్రయోగాలు చేసి ఎన్నో ప్రమాద కరమైన సూక్ష్మజీవులను కనుగొన్నారు. ఆ సూక్ష్మజీవులు అరికట్టే వ్యాక్సిన్ లు రూపొందించి మనుషులనే కాక, జంతువులను కూడా ఎన్నో భయంకరమైన వ్యాధుల నుంచి కాపాడారు. పాశ్చర్ 1822 సంవత్సరం డిసెంబరు 27న ఫ్రాన్స్ లోని డోల్ గ్రామంలో జన్మించాడు. పాశ్చర్ పాఠశాలకు వెళ్ళకుండా కొంతవరకు విద్యావంతుడయ్యాడు. చిత్రలేఖనంలో మంచి ప్రతిభ కనపరిచేవాడు. తల్లిదండ్రులతో పాటు ఇరుగుపొరుగు వారిని, స్నేహితులని బొమ్మలు పెయింట్ చేశాడు. గణితం, భౌతిక, రసాయనిక శాస్త్రాలంటే ఇష్టమున్న పాశ్చర్ ఉపాధ్యాయ జీవితాన్ని గడపాలను కొనేవాడు. పదహారేళ్ల వయసులో కాలేజీ చదువు కోసం పారిస్ లో అడుగుపెట్టాడు. డాక్టరేట్ పూర్తిచేసి 1848లో స్ట్రాస్ బర్గ్ విశ్వ విద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా నియమితులయ్యారు. యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కూతురు మేరీ లారెంట్ ను పెళ్ళిచేసుకోగా, ఐయిదుగురు పిల్లలు పుట్టినా, టైఫాయిడ్ వల్ల ఇద్దరు, మశూచి వల్ల ఒకరు, ముగ్గురు మరణించారు. పాశ్చర్ అంగారక పదార్థాలు ధ్రువిత కాంతిని ఏ విధంగా విచలనం చెందిస్తాయో అధ్యయనం చేసి "స్టీరియో కెమిస్ట్రీ" అనే కొత్త రసాయన శాస్త్రాన్ని రూపొందించారు. తరువాత తన పరిశోధనలను పులియడం (ఫెర్మెంటేషన్ ) వంటి అంశాలపై కొనసాగించి సూక్ష్మక్రిములపై అనాదిగా ఉన్న భావాలను ఖండించి కొత్త సిద్ధాంతాలను రూపొందించాడు. ద్రాక్షసారా (వైన్) వల్ల వచ్చే వ్యాధులు, మిల్ల్వైన్ పద్ధతులు, వెనిగర్ తయారీ మొదలైన అనేక అంశాలపై కొత్త విషయాలు కనుగొన్నాడు. రేబీస్ అనేది వైరస్ ల వల్ల కలిగే ఓ భయంకరమైన వ్యాధి. అది కుక్కల నుండి మనుషులకి సోకుతుంది. ఈ వైరస్ బాక్టీరియాల కన్నా అతి చిన్నదైన వస్తువు. కనుక పాశ్చర్ వాడిన సూక్ష్మదర్శినిలో ఇది కనిపించ లేదు. ఆ వైరస్ వ్యాధితో కేంద్ర నాడీ వ్యవస్థ పై ప్రభావితం చేస్తుంది. పాశ్చర్ ఆ వ్యాధి సోకిన జంతువుల వెన్నుపాము నుంచి ద్రవం సంగ్రహించి, వివిధ పద్ధతుల చేత ఆ ద్రవం యొక్క రోగ తీవ్రతని క్షీణపరిచి, ఆ ద్రవాన్ని తిరిగి కుక్కల మీదకి ఎక్కించి రేబీస్ కి వాక్సీన్ ని రూపొందించారు. కోళ్లకు వచ్చే కలరా వంటి పారుడు వ్యాధిపై పరిశోధన జరిపి వ్యాధి కారకాలైన సూక్ష్మజీవులను బలహీనపరచి ఇతర కోళ్ళకు ఎక్కించి వాటిలో రోగనిరోధక శక్తి పెరిగి తర్వాత కాలంలో రోగం రాకుండా రక్షిస్తుందని నిర్ధయానికి వచ్చారు. 1870 దశాబ్దంలో టీకా పద్ధతులను పశువులలో వచ్చే ఆంత్రాక్స్ వ్యాధి మీద ప్రయోగించాడు. ఈ విధంగా కొన్ని ప్రాణాంతక వ్యాధులకు సూక్ష్మక్రిములు కారణాలన్న విషయాన్ని నిరూపించాడు. అందువలన మనిషులు గాని, జంతువులు గాని అంటు వ్యాధితో మరణిస్తే ఆ శవాన్ని దహనం చేయాలని చెప్పారు. భూమిలో పాతిపెడితే శరీరంలోని క్రిములు బయటకు వచ్చి వాటివలన ఇతరులకు ఆ వ్యాధులు వ్యాపిస్తాయని వివరించాడు. పాశ్చర్ తన పూర్తి జీవితాన్ని శాస్త్ర పరిశోధనలకు అంకితం చేశారు. సంకల్ప బలం, నిరంతర శ్రమతో విజయాన్ని సాధించవచ్చని పాశ్చర్ విశ్వాసం. పాశ్చర్ సూక్ష్మ జీవశాస్త్రంలో అత్యుత్తమ గౌరవమని పిలిచే లీవెన్ హాక్ బహుమతిని 1895లో పొందాడు. రెండు సార్లు గుండె పోటు, తరువాత పక్షవాతం వచ్చినా జీవితాంతం పరిశోధన చేసి మానవాళికి వెలకట్టలేని సేవ చేసిన పాశ్చర్ 1895 సెప్టెంబరు 28న పరమపదించారు. లూయిస్ పాశ్చర్ జ్ఞాపకర్థంగా ఆయన మరణించిన రోజైన సెప్టెంబరు 28న ప్రపంచ రేబీస్ దినోత్సవం జరుపు కుంటారు.



## విద్యుత్ షాక్ తో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి**



కొల్చారం,డిసెంబర్26(సూర్య రేఖ) సీఎం పర్యటన సందర్భంగా కిష్టాపూర్ నుండి మెదక్ వరకు ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీల కారణంగా మండల ప్రజలను కిష్టాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు మృతి చెందారు.సీఎం పర్యటన సందర్భంగా మెదక్ వరకు రోడ్డుకు ఇరువైపుల భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.కిష్టాపూర్ వద్ద 11 కేవీ విద్యుత్ వైర్ కిందనే ఓ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు.బుధవారం రాత్రి సుమారు 11:30 గంటల ప్రాంతంలో నవీన్,ప్రసాద్ మెదక్ హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన ఉన్న తమ పొలంలో వరి నారులోకి అడవి పందులు రాకుండా నిప్పు పెట్టి రావడానికి వెళ్లారు. రోడ్డుపై ప్రమాదకరంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు తాగడంతో షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందారు.ఈ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి గురువారం సాయంత్రం కిష్టాపూర్ గ్రామానికి సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..రైతులు గ్రామాలకు వెళ్లే దారిలో విద్యుత్ వైర్లకు దగ్గరగా ప్రమాదకరంగా ఫ్లెక్సీలు పెట్టడంతోనే యువకులు మరణించారని ఆరోపించారు.ఇటీవల సంగతి ఘటనలో హీరో అల్లు అర్జున్ ను తప్పు పట్టిన సీఎం రేవంత్ రెడ్డి కిష్టాపూర్ ఘటనకు బాధ్యత వహించాలన్నారు.సంధ్యా థియేటర్ ఘటనలో బాధితులకు రూ.2 కోట్ల పరిహారం చెల్లించినట్లు,కిష్టాపూర్ ఘటన బాధితులకు సైతం పరిహారం ఇవ్వాలన్నారు. మృతుల కుటుంబాలకు బీఆర్ఎస్ అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## ఆర్థిక విధ్వంసం...

**కేసీఆర్ ప్రభుత్వం.. ఖాళీ ఖజానా చేతికి ఇచ్చినా..**

**మెదక్ జిల్లా అభివృద్ధి పథవిల్లుతుంది..**

**మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్**



రామాయంపేట,డిసెంబర్26(సూర్య రేఖ) మెదక్ నియోజక వర్గం అభివృద్ధి ఎలా ఉంటుందో...ఒక ఏడాది కాలంలోనే ప్రజలు గుర్తించేలా రూ.780 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ గురువారం వెల్లడించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఎమ్మెల్యేగా గెలుపొందిన సంవత్సరంలోపే సామాజిక న్యాయం, కులమతాలకు అతీతంగా సంపూర్ణంగా జరిగిందని పేర్కొన్నారు. సంక్షేమం,అభివృద్ధి పాలనల మధ్య సమతూల్యత,సమగ్రంగా సాక్షి భూతం అయ్యిందన్నారు.ప్రజల హృదయాలను గెలుచుకోని అతి చిన్నవయస్సులో ఎమ్మెల్యే గా నేను గెలుపొందానని ఆయన గుర్తుచేశారు.మెదక్ చర్చికి కనివిని ఎరుగని రీతిలో రూ.29,18,50,000 నిధులను వందేళ్ళ చర్చికి ముఖ్యమంత్రి స్వయంగా వచ్చి ఇచ్చిన తీరును చూసి గురువులు చర్చిలో ప్రార్థనలు,ప్రసంగాలు ప్రపంచానికి చర్చి గుడి గంటల ద్వారా అభివృద్ధి నినాదాలు మారుమ్రోగాయి.అలాగే పది సంవత్సరాల కాలంలో ఒక్కసారిగా కూడా ఏడుపాయల దుర్గామాతను దర్శించుకోని ఆనాటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సిగ్గుతో తలవంచుకోవాలని ఎద్దేవా చేశారు.సాక్షాత్తు ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి రావడం,రూ.780 రూపాయల కోట్లతో శంకుస్థాపన జరిగిన తీరు మెదక్ జిల్లా చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

**మెదక్ జిల్లా మైనార్టీల కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తా...**

మెదక్ నియోజక వర్గ మైనార్టీల ముస్లింల కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ అన్నారు. హజ్ హౌజ్,తాజ్ మినార్, మైనార్టీ ఫంక్షన్ హాల్ లను నిర్మాణం చేపడతామని,మొదటి సంవత్సరంలో ఖాళీ ఖాజానాను చేతికిచ్చినా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలు తీసుకెళ్తున్నారని ఆయన కొనియాడారు.ఈ స్థితిలో మెదక్ నియోజక వర్గానికి రూ.780 కోట్లు మంజూరు చేయడం ఆశామాషీ కాదని ఆయన అన్నారు.

**సాంస్కృతిక పర్యాటక కేంద్రంగా సుసంపన్నం చేస్తా...**

మెదక్ నియోజక వర్గంలోని ఏడుపాయల దుర్గాభవాని,మెదక్ రాచవీడు ఖిల్లా, ప్రపంచఖ్యాతి గాంచిన చర్చి,పోచారం అభయారణ్యం,కొంటూర్ చెరువులను అత్యాదునిక పర్యాటక కేంద్రాలుగా ఒక హబ్ గా తీర్చిదిద్ది,ప్రపంచ పర్యాటకులను ఆకర్షించేలా ప్రణాళికను రూపొందిస్తున్నట్లు నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ తెలిపారు.

**రాజకీయ చరిత్రను తిరిగి రాస్తాను...**

రాజకీయాల కోసం వాడుకునే నాయకులకు మెదక్ ప్రాంతం కావాలని,అభివృద్ధికి మాత్రం మెదక్ ప్రాంతం వైపు కన్నెత్తి చూడని నాయకులకు రాజకీయం అంటే ఏంటో అసలు రంగు ముందుంది చూపిస్తా అని మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ అన్నారు.రాజకీయాల కోసం మెదక్ ప్రాంతానికు వచ్చి అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రభుత్వంపై నిందలు వేయడం సరియైంది కాదని ఆయన హెచ్చరించారు.

# నిస్వార్థంగా అధికార కాంక్ష లేకుండా ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించేది కమ్యూనిస్టులే






**విఎస్ బోస్,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు..**
**ఉప్పల్ నియోజకవర్గ వ్యాప్తంగా సీపీఐ శత జయంతి వార్షికోత్సవాలు..**

**ఉప్పల్,,డిసెంబర్26(సూర్యరేఖ)** నిస్వార్థంగా అధికార కాంక్ష లేకుండా ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించేది కమ్యూనిస్టులేనని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్. బోస్ పిలుపునిచ్చారు. సీపీఐ శత జయంతి వార్షికోత్సవాల సందర్భంగా మల్లాపూర్ సీపీఐ సమితి ఆధ్వర్యంలో నూతన కూడలి వద్ద, రామంతపూర్ లో ఎర్రజెండాను బోస్ ఎగురవేశారు.అనంతరం సీపీఐ శత జయంతి సందర్భంగా ప్రతిజ్ఞ చేసి,కేక్ ను కట్ చేసి కార్యకర్తలకు అందజేశారు. ఈసీఐఎల్ నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ వద్ద సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జీ.దామోదర్ రెడ్డి,ఈసీఐఎల్ చౌరస్తా ఆవరణలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.శంకర్ రావు,జి హెచ్ ఎంసి కార్యాలయం వద్ద జీ.లక్ష్మీ నారాయణ, నాగోల్ డాంగే భవన్ వద్ద సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి పి.రామ్ నారాయణ, అశోక్ నగర్ వద్ద భిక్షపతి,నాచారం వద్ద శాఖ కార్యదర్శి కృపాకర్ లు ఎగురవేశారు.ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్ మాట్లాడుతూ...సీపీఐ స్థాపన జరిగి వంద సంవత్సరాలైందని, జరిగిన కాలమంతా పోరాటాలు, త్యాగాల చరిత్రేనని వారు అన్నారు.దేశం కోసం, ప్రజల కోసం గొప్ప పోరాటాలు చేసిందని, మనదేశ విముక్తి కోసం స్వాతంత్ర్య ఉద్యమంలో సీపీఐ పాల్గొన్నదని వారు గుర్తు చేశారు. స్వాతంత్ర్యం అనంతరం దేశ వ్యాప్తంగా కమ్యూనిస్టు రక్తం, స్వేదం చిందించిన తరువాతనే మనం పురోగతి సాధించామన్నారు.భారతదేశ చరిత్రలో 1925 డిసెంబరు 26న సీపీఐ స్థాపన గొప్ప సంఘటనగా నిలిచిపోయిందన్నారు. కార్మికులు, కర్షకులు, మహిళలు, అణగారిన వర్గాల సమస్యల పరిష్కార సాధన కోసం సీపీఐ అవిరాళంగా కృషి చేసిందని వారు ఉద్ఘాటించారు. స్వాతంత్ర్యం,సమానత్వం, సామాజిక మార్పు, ప్రజాస్వామ్య సూత్రాల పరిరక్షణ కోసం సుదీర్ఘకాలం జరిగిన పోరాట ఫలితంగా రాజ్యాంగ రూపకల్పన జరిగిన విషయాన్ని కమ్యూనిస్టులు దేశ ప్రజలకు ప్రచారం ద్వారా తెలియజేస్తూనే ఉన్నారన్నారు. వంద సంవత్సరాల క్రితం నాటి వారసత్వాన్ని రక్షించడం, విస్తరించడం, వర్గరహిత, కుల రహిత సోషలిస్టు నూతన ఇండియా కోసం పోరాటంలో విఖ్యాతమైన మన పాత్రను కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ.దామోదర్ రెడ్డి,సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్ రావు,ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర,ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్,సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు పి.లక్ష్మీ నారాయణ,నారా నర్సింహా, భిక్షపతి, నర్సింగ్ రావు, టి.మల్కయ్య, అక్బర్. ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ నేతలు అజీమ్ పాషా,ఇర్ఫాన్,గిరి బాబు, శేఖర్,రవి తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి పంటలకు సిద్ధమవుతున్న రైతన్నలు




**నిజాంపేట,డిసెంబర్26(సూర్యరేఖ)**మండల వ్యాప్తంగా రైతులు యాసంగి వరి పంట నాట్లకు సిద్ధమవుతున్నారు.ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురవడం బోర్లు మంచిగా పోయడంతో రైతన్నలు వరి నాట్లకే మొగ్గు చూపుతున్నారు.మరికొందరు రైతులు చాలామంది మొక్కజొన్న పంటలు వేయడం జరిగింది.ఏది ఏమైనాప్పటికీ రైతులు మాత్రం వరి పంటలకే మొగ్గు చూపుతున్నారని వ్యవసాయ అధికారులు తెలిపారు.అదేవిధంగా వాతావరణ పరిస్థితుల అనుగుణంగా వరి నాట్లు వేసేటప్పుడు తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు.

## వాణిజ్య వ్యాపార తాపీ మేస్త్రీలకు అవగాహన కార్యక్రమం..




**నిజాంపేట,డిసెంబర్26(సూర్యరేఖ)** అత్యంత మా కట్టడాలకు ప్రతిష్టమైన సిమెంట్ ఎంపీ బిర్లా సిమెంట్ అని కంపెనీ జిల్లా టెక్నికల్ ఆఫీసర్ భానుచందర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన నిజాంపేట మండల కేంద్రంలో గురువారం వాణిజ్య వ్యాపారస్తుల తాపీ మేస్త్రీలకు సిమెంట్ నాణ్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎంపీ బిర్లా సిమెంట్ చాలా దృఢత్వాన్ని కలిగి ఉంటుందని కట్టడాలు త్వరగా పూర్తవుతాయని పర్యావరణానికి మరింత అనుకూలంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో డీలర్ పన్యాల వెంకటరెడ్డి,రాజిరెడ్డి,వేణు,శివ, సిద్ధరాములు,చంద్రకాంత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ శివాలయంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మండల పూజలో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**ఉప్పల్,డిసెంబర్ 26(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ లోని చిలకేశ్వర ఆంజనేయస్వామి ఆలయంలో చిల్కానగర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మండల పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు. అనంతరం న్యూరాంనగర్ కాలనీలో ప్రవీణ్ ముదిరాజ్ ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అయ్యప్ప స్వామి ఆశీస్సులు చిల్కానగర్ డివిజన్ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.అయ్యప్ప స్వామి పూజలో ప్రత్యేక ఆహ్వానితులుగా అంబర్ పేట్ శంకర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఏదుల్ల కొండల్ రెడ్డి,కొక్కొండ జగన్, శ్యామ్, చిల్కానగర్ డివిజన్ పుర ప్రముఖులు బూర్గుల రమేష్ గౌడ్, గురుస్వాములు దాసరి కృష్ణ, అమృతరావ్, వాసు,కందాడి శ్రీనివాస్ రెడ్డి, అనసూయ రెడ్డి,బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ తెలంగాణ స్టేట్ ఖేల్ కో కన్వీనర్ గా నిజాంపేట మండల వాసి బండారి ప్రశాంత్



**నిజంపేట,డిసెంబర్26(సూర్య రేఖ)** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 43వ రాష్ట్ర మహాసభలను సిద్దిపేట జిల్లాలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ ఖేల్ కో-కన్వీనర్ గా బండారి ప్రశాంత్ ని రాష్ట్ర అధ్యక్షులు జానారెడ్డి, నియమించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ...నాపై నమ్మకంతో రాష్ట్ర శాఖలో చోటు కల్పించినందుకు రాష్ట్ర శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.ఇకముందు కూడా అనేక ఉద్యమాలు చేసి ఈ జాతీయ పునర్నిర్మాణం కోసం పనిచేస్తూనే ఉంటానని ఆయన తెలిపారు.అలాగే విద్యార్థుల సమస్యలపై ఎల్లప్పుడూ పోరాటం చేస్తానని వారు అన్నారు.

## నేడు గురునానక్ హైస్కూల్లో.. ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి క్రీడా పోటీలు.



**రాజేంద్రనగర్ ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం వెల్లడి..**
**క్రీడోత్సవాలను ప్రారంభించనున్న ఎంఈఓ శంకర్ రాథోడ్,విశ్రాంత ఎస్పీ ప్రీతమ్ సింగ్**
**ఆయా పోటీల్లో సత్తచాటనున్న సుమారు 4000 మంది విద్యార్థులు..**

**రాజేంద్రనగర్,డిసెంబర్ 26** రాజేంద్రనగర్ మండల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన చిక్ ఛావునిలోని గురునానక్ హైస్కూల్ మైదానంలో విద్యార్థులకు మండల స్థాయి క్రీడా పోటీల నిర్వాహనకు కావలసిన ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఆ సంఘం అధ్యక్షుడు ఎం.ప్రభాకరా చారి,ప్రధాన కార్యదర్శి జి.శరవణ్ కుమార్, కోశాధికారి ఎస్ఆర్. రజినీకాంత్,క్రీడా విభాగ కార్యదర్శులు బోయ లక్ష్మణ్,వేణుగోపాల్ తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు ఈ క్రీడా పోటీలను రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ అధికారి కె.శంకర్ రాథోడ్,విశ్రాంత ఎస్పీ ప్రీతమ్సింగ్ హాజరై ప్రారంభిస్తారని చెప్పారు.మండల పరిధిలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలకు చెందిన సుమారు 4000 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఆయా పోటీల్లో తమ ప్రతిభ చాటనున్నారన్నారు. అందుకోసం ఇప్పటికే పోటీల్లో పాల్గొనే విద్యార్థులు పేర్లు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. వారికి జూనియర్,సబ్ జూనియర్, సీనియర్ విభాగాల్లో డ్రాయింగ్ పెయింటింగ్, వ్యాసరచన, వ్యక్తృత్వ పోటీలు, క్యారమ్స్,చెస్.స్పెల్ బీ,అథ్లెటిక్స్,షాట్ పట్,మనో యాక్షన్, కబడ్డీ తదితర పోటీలు గురునానక్ హైస్కూల్ గ్రౌండ్ లో ఉంటాయన్నారు.అలాగే ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు అత్తాపూర్ రాంబాగ్ సమీపంలోని హైదరాబాద్ స్కాట్స్ స్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కీడ్రా పోటీలను విజయవంతం చేయడా మండల పరిధిలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రతి ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్ తమ వంతు సహకారం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# కామారెడ్డి ఘటన విషాదకరం ఎస్పీ సింధు శర్మ



**కామారెడ్డి,డిసెంబర్ 26(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లాలో ఎస్సై మహిళా కానిస్టేబుల్ కంప్యూటర్ ఆపరేటర్ మృతదేహాలు వడ్లూరు చెరువులో లభ్యమయ్యాయి.శుక్రవారం రాత్రి ఇద్దరి మృతదేహాలను వెలికి తీయగా గురువారం తెల్లవారుజామున ఎస్సై సాయికుమార్ మృతదేహాన్ని పోలీసులు రాత్రి మొత్తం వెతికి బయటకు తీశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన మిస్టరీ కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ స్పందించారు.మొదట చెరువు కట్టపై ఎస్సై మృతదేహాన్ని పరిశీలించిన ఆమె పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అనంతరం మీడియాతో ఎస్పీ మాట్లాడుతూ. చెరువులో శృతి కానిస్టేబుల్ నిఖిల్ ఆపరేటర్ సాయికుమార్ బిక్కనూరు ఎస్సై ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. సెల్ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా మిస్సైన ముగ్గురి ఆచూకీ తెలుసుకున్నామ ని ఆమె తెలిపారు. ఎస్సై జేబులోనే సెల్ఫోన్ గుర్తించామని పోస్టుమార్టం నివేదిక వచ్చేవరకు ఆత్మహత్యకు గల కారణాలు చెప్పలేమని ఆమె అన్నారు.ముగ్గురి మరణంపై విచారణ కొనసాగుతుందని కేసులో పూర్తి దర్యాప్తు అనంతరం వివరాలు వెల్లడిస్తామని కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ తెలిపారు

## నాణ్యమైన వైద్య సేవలందించాలి..

**ఏలూరి హాస్పిటల్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**రాజేంద్రనగర్,డిసెంబర్ 26** నాణ్యమైన వైద్య సేవలందించడంలో పోటీ పడాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.గురువారం డివిజన్ పరిధిలోని పద్మశాలిటౌన్ షిప్ దమ్మాయిగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏలూరి హాస్పిటల్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నిర్వాహకుల కు శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పిట్టల నరేష్ ముదిరాజ్, మహేష్ గౌడ్, ఎండీ.భాను చందర్,డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకే తన జీవితం అంకితం





**అసంఘటిత కార్మిక బోర్డు మాజీ చైర్మన్ ఉమ్మన్నగారి దేవేందర్ రెడ్డి**

**వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పద్మా దేవేందర్ రెడ్డి,మదన్ రెడ్డి, మాజీ చైర్మన్ మఠం బిక్షపతి..**

**పార్టీలకతీతంగా శుభాకాంక్షల వెల్లువ..**



**కొల్చారం,డిసెంబర్ 26(సూర్యరేఖ)** తన రాజకీయ జీవితం ప్రజలకే అంకితం అని తెలంగాణ రాష్ట్ర అసంఘటిత కార్మిక బోర్డు మాజీ చైర్మన్ బిఆర్ఎస్ నర్సాపూర్ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ ఉమ్మన్నగారి అన్నారు. దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం నర్సాపూర్ నియోజకవర్గంలో సందడి వాతావరణంలో ఘనంగా జరిగాయి.తునికి నల్ల పోచమ్మ దేవస్థానం దగ్గర నియోజకవర్గ నాయకులు,కార్యకర్తల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి కార్యకర్తలతో కలిసి భోజనాలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. దేవేందర్ రెడ్డి క్రమశిక్షణ గల నాయకుడని పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన వ్యక్తి అని,ఇప్పటి తరం నాయకులు ఈయన ద్వారా ఎంతో నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ...తన రాజకీయ జీవితం ప్రజాసేవకే అంకితమని అన్నారు.తనను ఆదరించి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వారితోపాటు వివిధ మాధ్య మాల ద్వారా తనకు శుభాకాంక్షలు తెలిపిన అభిమానులకు బీఆర్ఎస్ కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నర్సాపూర్ నియోజకవర్గం నుండి వచ్చిన పార్టీల నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## మార్కెట్ లో రూ.10 కే రెండు కిలోల టమాట..



**నిజాంపేట,డిసెంబర్26(సూర్యరేఖ)** మండల కేంద్రంలో గురువారం మార్కెట్ సంత కొనసాగింది.ఈ మార్కెట్ సంతలో కూరగాయల రేట్లు అమాంతం తగ్గిపోయాయి.పది రూపాయలకే రెండు కిలోల టమాటాను విక్రయించారు.రూ.80 నుండి100 రూపాయల కు కిలో పలికే చిక్కుడుకాయ,గోపి పువ్వు,బీరకాయ,పచ్చిమిర్చి, తదితర కూరగాయలు పది రూపాయలకే విక్రయించడంతో జనాలు ఎగబడి కొన్నారు.వ్యాపార రంగాలలో అన్ని రంగాలవారు అభివృద్ధి చెందుతుంటే.రైతు మాత్రం అభివృద్ధి చెందడం లేదనే దానికి ఇదొక నిదర్శమని చెప్పుకోవచ్చు..ప్రతిదానికి ఒక రేటు అంటూ ఉంటే రైతు పండించిన కూరగాయల పంటలకు ధరలు లేకపోవడం రైతు చేసుకున్న పాపమా..దేవుడు శాపమా అని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు.

## వేం నరేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మందముల పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,డిసెంబర్ 26(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రధాన సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం గచ్చిబౌలిలోని నివాసంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...వేం నరేందర్ రెడ్డి ప్రధాన సలహాదారుడుగా కొనసాగుతూ ప్రజా సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తున్న నరేందర్ రెడ్డి మరెన్నో ఉన్నత పదవులు ఆకాంక్షించి ఆయురారోగ్యాలతో విరసిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వజ్రేష్,యాదవ్ భూపతిరెడ్డి పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

**విద్యుత్ శాఖ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి**



**ఉప్పల్,డిసెంబర్26(సూర్యరేఖ)**శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా ఈ నెల 27వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు చిలుకానగర్ విద్యుత్ శాఖ ఏ.ఈ. వినయ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఆ సమయంలో బాలాజీ హిల్స్,వెస్ట్ బాలాజీ హిల్స్, ఈస్ట్ బాలాజీ హిల్స్,పద్మావతి కాలనీ,నార్త్ బాలాజీ హిల్స్, రాజశేఖర్ కాలనీ, సూర్యహిల్స్, నవోదయ కాలనీ, హేమానగర్,కుమ్మరి కుంట,న్యూరామ్ నగర్ కాలనీ,మ్యాక్ డోల్ కాలనీ,గాయత్రి హిల్స్,సప్తగిరి కాలనీ,మల్లయ్యనగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమ తో తమ సిబ్బందితో సహకరించాలని వినయ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# పోలీసు శాఖలో విషాదకరం.



ఎస్సై సాయికుమార్ | కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ | కానిస్టేబుల్ శ్రుతి

**కామారెడ్డి,డిసెంబర్26(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లాలో పోలీసు శాఖలో విషాదకరం చోటుచేసుకుంది.కామారెడ్డి జిల్లా బిక్నూర్ ఎస్సైగా పనిచేస్తున్న సాయికుమార్ బిబి పేట పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న శృతి బిపేట సహకార సంఘం ఆపరేటర్ నిఖిల్ బుధవారం సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి పెద్ద చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నారు.ఎస్సై సాయికుమార్ సెల్ఫోన్ బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి స్విచ్ ఆఫ్ రావడంతో పోలీసు అధికారులు ఆయన కోసం ఆరా తీయడం ప్రారంభించారు. బివిపేట పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న కానిస్టేబుల్ శ్రుతి బుధవారం ఉదయం విధులు ముగించుకొని ఇంటికి వెళు తున్నట్లు స్టేషన్ లో చెప్పి బయటకు వచ్చేశారు. మధ్యాహ్నమైనా కుమార్తె రాకపోవడంతో గాంధారి మండలం గురజాల్ లో ఉంటున్న ఆమె తల్లిదండ్రులు బిబిపేట పోలీసులకు సమాచారం ఇచ్చారు.స్టేషన్ నుంచి ఎప్పుడు వెళ్లిపోయినట్లు వారు తెలపడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. శృతి తల్లిదండ్రులు వెంటనే అధికారులను సంప్రదించారు. ఆమె ఫోన్ సిగ్నల్ ఆధారంగా సదాశివానగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి చెరువు వద్ద ఉన్నట్లు గుర్తించారు.ఎస్పి ఆధ్వర్యంలోని పోలీసులు అక్కడికి చేరుకొని బుధవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో చెరువు వద్ద కానిస్టేబుల్ శ్రుతి సెల్ తో పాటు బీబీపేటకు చెందిన నిఖిల్ సెల్ కూడా దొరికింది.బిక్నూర్ ఎస్సై సాయికుమార్ కు చెందిన కారు పాదరక్షలు నిఖిల్ పాదరక్షలు కనిపించాయి. అనుమానంతో చెరువులో గాలించడంతో బుధవారం రాత్రి కానిస్టేబుల్ శ్రుతి కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ గురువారం ఉదయం ఎస్సై సాయికుమార్ మృతదేహాలు లభ్యమయ్యాయి.దీంతో పోలీసు శాఖలో విషాద కరుణ సంఘటన నెలకొంది.డ్యూటీలో చాలా నిక్కచిక్కగా ఉండే ఎస్ఐ సాయికుమార్ ఆత్మహత్య చేసుకున్నంత పిరికివాడు కాదని ఆయన కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.అసలు ముగ్గురు ముక్కుముడిగా ఆత్మహత్యకు పాల్పడటానికి కారణాలు అనే కోణంలో పోలీసులు విచారణ చేపడుతున్నారు.

## అమిత్ షా ను కేబినెట్ నుండి భర్త రఫ్ చేయాలి

**గద్ద క్రాంతి కిషోర్**



**ఉప్పల్,డిసెంబర్26(సూర్యరేఖ)** పార్లమెంట్ సాక్షిగా డాబీఅర్ అంబేద్కర్ పై అమిత్ షా చేసినా వాక్యాలను ఖండిస్తూ నాచారం డివిజన్ లోని డా.బీ.అర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం గద్ద క్రాంతి కిషోర్ ఆద్వర్యంలో అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలని, వారిని కేబినెట్ నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నుతలకంటి రాజు,ఆలయ మెంబర్ పూర్ణిమ,ఏర్పుల సుజాత,బొల్లం నరేష్, చిలుక నరేష్,రాకేష్,చందు నాయిక్,అబ్రహం, రాజేశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 8 నుండి ఆర్పిఎల్ క్రికెట్ టోర్నీ..



**రామాయంపేట,డిసెంబర్26(సూర్యరేఖ)**జనవరి 8 2025 నుండి బాలు జొన్నల రామాయంపేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్ని ప్రారంభం అవునన్నట్లు నిర్వాహకులు మల్లేష్ బసన్నపల్లి, ఉమా మహేష్ లు తెలిపారు.గురువారం స్థానిక కళాశాల మైదానంలో రామయంపేట ప్రీమియర్ లీగ్ మ్యాచ్ ల షెడ్యూల్ ను,టోర్నీ స్పాన్సర్ బాలు జొన్నల చేతులమీదుగా విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 8న ప్రారంభమావనున్న టోర్నీ, జనవరి 19న జరిగే ఫైనల్ మ్యాచ్ తో ముగుస్తుందన్నారు. 12 రోజులపాటు,32 మ్యాచులు జరుగుతాయని వారు తెలిపారు.ఈ క్రికెట్ టోర్నీ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. లైవ్ టెలికాస్ట్ తో పాటు, ఐపీఎల్ తరహాలో అన్ని హంగులతో టోర్నీ కొనసాగు తుందన్నారు.ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్ని స్పాన్సర్ జొన్నల బాలు, ఆర్ఆర్ క్రికెట్ టీంఓనర్ రాంకీ, నవతే జ, నాంపల్లి, వికాస్ తో పాటు పలువురు ఉన్నారు.

# కొండకల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



**శంకర్ పల్లి,డిసెంబర్ 26(సూర్యరేఖ)** కొండకల్ గ్రామ అధ్యక్షుడు రామ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ కాశీనాథ్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన గుత్తి ఆనంద్,చాకలి ఆంజనేయులు,రాథోడ్ రవి,పాత్లోత్ లక్ష్మణ్ కాంగ్రెస్‌లో చేరారు.అనంతరం కాశీనాథ్ గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి అభినందనలు తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న కార్యకర్తల కు పార్టీ గుర్తింపు ఉంటుందని అన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 2,500లు, గృహజ్యోతి పథకంతో ప్రతి మహిళ కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత కరెంట్,ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు లేనివారికి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షలు,యువ వికాసం కింద 5 లక్షల విద్య భరోసా కార్డు అమలు చేస్తామన్నా రు.కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న ఆరు గ్యారెంటీ పథకాల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని వారు తెలిపారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నా రు.ఈ కార్యక్రమంలో కాలే యాదయ్య, మధుసూదన్ రెడ్డి,చేవెళ్ల యూత్ అధ్యక్షుడు మహిపాల్, ఏఎంసీ చైర్మన్ శ్రీహరి,గ్రామ యూత్ అధ్యక్షుడు వెంకట్ రాజు,పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భారత గడ్డపైన పోరాటాల ఎర్ర జెండాకు వంద సంవత్సరాలు పూర్తి..

**ఓరుగంటి యాదయ్య**




**తుర్కయంజాల్,డిసెంబర్ 26(సూర్యరేఖ)** భారత కమ్యునిస్టు పార్టీ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పి.శివకుమార్ ఆధ్వర్యం లో తుర్కయంజాల్ మున్సిపాలిటీ చౌరస్తాలో గురువారం ఏర్పాటు చేసిన సిపిఐ జెండా ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య హాజరై జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ... స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాడటంతో పాటు,దోపిడీకి వ్యతిరేకంగా దేశ ప్రజలను ఐక్యం చేయడంలో కమ్యూనిస్ట్ పార్టీ కీలక భూమిక పోషించిందని అన్నారు.తెలంగాణా సాయుధ పోరాటాన్ని నిర్వహించడంతో పాటు దేశంలో అనేక కార్మిక,కర్షక పోరాటాలను నిర్వహించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కె.శ్రీను,పల్లపు శివకుమార్,శ్రీకాంత్,వట్టి విజయ, సుందరమ్మ, భాస్కర్,రాములు,నాగేశ్వర్,ఏఐఎస్ఎఫ్ నాయకులు గండికోట శివ, వివేక్, తదితరులు పాల్గొన్నారు.

# జైలు పక్షి కవిత మాటలకు విలువ ఏది

**తెలంగాణ మహిళలోకానికి మచ్చ తెచ్చిన లిక్కర్ రాణి..**
**అబద్దాల హరీష్ రావు అగ్గిపెట్టె పేరుతో తెలంగాణ వీరులను బలి చేసావ్..**
**పద్మాదేవేందర్ రెడ్డి మెదక్ ను ముంచింది..**
**రూ.30 కోట్ల రోడ్డు పనులకు బ్రేక్ వేసింది..**
**మంచి మాటలు ప్రజలకు చెప్పండి..**
**ఆత్మహత్యలకు ప్రోత్సహించకండి..**
**ప్రభుత్వానికి సహకరించండి మీరు చేసిన పనులు నిజాలు తెలపండి..**
**తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్**



**రామాయంపేట,డిసెంబర్26(సూర్యరేఖ)** లిక్కర్ కేసులో ఎన్నో నెలలు ఢిల్లీలో జైలు గోడల మధ్య జీవితం గడిపి తండ్రి పరపతితో ప్రజల మధ్య తిరుగుతున్న కవిత తెలంగాణ ఆడపడుచుల గురించి మాట్లాడడం విచిత్రంగా ఉన్నదని తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్ అన్నారు.ఆయన తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...జైలు పక్షిగా చేసిన అవినీతి కోర్టు గుర్తించి రిమాండ్లో కొన్ని నెలలపాటు పెట్టిన తానేదో తెలంగాణ ఆడపడుచుల తరపున గొప్ప పని చేసినట్టు తాను నీతికి నిజాయితీకి నిలబడ్డట్లు కల్వకుంట్ల కవిత క్రిస్మస్ సందర్భంగా మెదక్ చర్చికి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులకు, మహిళలకు, కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తున్నదని ఆరోపించడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు.తెలంగాణ ఆడపడుచుల పరువును ఢిల్లీ జైలులో తాకట్టు పెట్టిన కవితకు ప్రజల గురించి ప్రభుత్వం గురించి రైతుల, ఆడపడుచుల గురించి మాట్లాడే అధికారం లేదని ఆయన విమర్శించారు.రామాయంపేటను కూడా దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని ఎన్నికల సభల్లో పలుమార్లు చెప్పిన హరీష్ రావు ఏమి అభివృద్ధి చేశాడని,మెదక్ నుండి నీళ్ల కోసం వచ్చిన పైపులను తన నియోజకవర్గానికి మళ్ళించుకొని మెదక్ ప్రజలకు ద్రోహం చేసిన తన్నీరు హరీష్ రావు ప్రజా సభల్లో ప్రజా సమావేశాల్లో ప్రజల మధ్య ప్రజల గురించి మాట్లాడే అర్హత లేదని ఆయన హెచ్చరించారు. అగ్గిపెట్టె దొరకలేదని తాను ఆత్మహత్య చేసుకునే వాడినని అమాయకులను తెలంగాణ ఉద్యమంలో ఆత్మ అర్పణకు ప్రోత్సహించిన హరీష్ రావుకు ప్రభుత్వాల గురించి ప్రజల గురించి రైతుల గురించి మాట్లాడే అధికారం లేదని ఆయన హెచ్చరించారు.మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి,మెదక్ ఏమీ కాకుండా రామయంపేట మండలంలోని ఉండి రామాయంపేటకు ఎంతో అన్యాయం చేసిందని ఆయన అన్నారు.ప్రజల పోరాటం చేసిన తర్వాతనే రామాయంపేటకు డివిజన్ డిగ్రీ కాలేజ్ ఇచ్చిందన్నారు.అంతకుముందు అడిగితే రామాయంపేటకు ఏమి చేయలేనని కరాకండిగా చెప్పిన ఆమె ఎన్నికలు రాగానే ప్రజల మెప్పు కొరకు ఎన్నో పోరాటాలకు జవాబుగా మాత్రమే అవి వచ్చాయని ఆయన అన్నారు. జాతీయ రహదారుల కోసం రూ.30 కోట్ల రూపాయల పనులు కాంట్రాక్టర్లను భయపెట్టి పర్సంటేజీ కోసం వేధిస్తే పారిపోయిన కాంట్రాక్టర్ నేడు రూ.30 కోట్ల పనులకు రూ.60 కోట్లు పెరిగాయన్నారు.ఈమె కూడా ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాకి స్వామి,కంభంపాటి విప్లవ కుమార్,జహీర్ ఖాన్, కోనాపూర్ వ్యవసాయ పరపతి సంఘం సభ్యులు మామిడి సిద్ధ రాములు,తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ముగ్గురు హెడ్ కానిస్టేబుల్ లకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ పి.ఉదయ్ కుమార్ రెడ్డి





**మెదక్,డిసెంబర్ 26(సూర్యరేఖ)**మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ జిల్లా డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...మెదక్ జిల్లాకు చెందిన ముగ్గురికి హెడ్ కానిస్టేబుల్ లకు ఏ.ఎస్.ఐలుగా పదోన్నతి పొందారని అన్నారు.గత కొంత కాలంగా ప్రమోషన్స్ గురించి ఎదురు ఓచూస్తున్న హెడ్ కానిస్టేబుల్స్ కు - ఏ.ఎస్.ఐలుగా ప్రమోషన్స్ రావడంతో సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారని,ఎన్నో విపత్కర పరిస్థితులలో తమ విధులను సక్రమంగా నిర్వహించి,సుధీర్ఘ సర్వీసులో ఎలాంటి రిమార్ కు లేకుండా తమ భాధ్యతను నిర్వర్తించి ఏ.ఎస్.ఐ లు గా పదోన్నతి పొందడం సంతోషంగా ఉందని ఏ.ఎస్.ఐ లుగా పదోన్నతి పొందడంతో భాధ్యత మరింత పెరిగిందని గుర్తుచేశారు.ఈ సందర్భంగా సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేసారు.

**పదోన్నతి పొందినా వారి వివరాలు..**
1.ఎండి ఉమర్ తూప్రాన్ పోలీస్ స్టేషన్
2. ఎస్.కె జానీ బాషా,తూప్రాన్
3.రాచప్ప రేగోడ్

# అనుమానాస్పద స్థితిలో ఎస్ఐ సాయికుమార్ మృతి





**కొల్చారం గ్రామంలో విషాదం..**

**కొల్చారం,డిసెంబర్26(సూర్యరేఖ)** సాయికుమార్ చిన్నప్పటి నుండి చదువుతోపాటు సామాజిక సేవ చెయ్యాలని ఉద్దేశంతో కొల్చారం గ్రామంలో నెలకొల్పిన సంఘమిత్ర యువజన సంఘంలో తోటి సభ్యులతో కీలక పాత్ర పోషించారు. సాయికుమార్ తన బాబాయ్ లక్ష్మీనారాయణ కానిస్టేబుల్ గా విధులు నిర్వహించడంతో తన బాబాయిని ఆదర్శంగా తీసుకుని ఎస్సై కావాలనే లక్ష్యంతో చదువుకు పేదరికం అడ్డు రాదని చదువుకుంటే ఏదైనా సాధించవచ్చు అనే తపనతో కష్టపడి చదివి ఎస్సై ఉద్యోగానికి ఎంపికయ్యారు. చిన్నకోడూర్,బిబిపేట్,ఎస్సైగా విధులు నిర్వహిస్తూ వృత్తిరీత్యా బదిలిలో భాగంగా ఈమధ్య కాలంలోనే బిక్నూరు మండలానికి బదిలీపై వచ్చిన ఎస్ఐ సాయికుమార్ ఎస్ హెచ్ ఓగా బాధ్యతలు చేపట్టి బిక్నూర్ పరిసర ప్రాంతాలలో శాంతి భద్రతల విషయంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంతరించుకున్నారు.గురువారం తెల్లవారుజామున ఎల్లారెడ్డి పెద్ద చెరువులో ఎస్సై సాయికుమార్ మృతదేహం లభ్యం కావడంతో కొల్చారం గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.ఎస్సై సాయికుమార్ మరణ వార్తతో కుటుంబీకులు గ్రామస్తులు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది ఇలా ఉండగా ఎల్లారెడ్డి పెద్ద చెరువులు ముమ్మర గాలింపుల్లో భాగంగా బిబిపేటలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న శృతి,ప్రైవేట్ ఉద్యోగి నిఖిల్, ఎస్సై సాయి కుమార్ మృతదేహాలు లభించడంతో వీరి మృతికి సంబంధించి అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**నివాళులర్పించిన..**
**- కొల్చారం ఎస్సై ముహమ్మద్ గౌస్**

అనుమాన స్పద స్థితిలో మృతి చెందిన భిక్కనూర్ ఎస్సై



సాయికుమార్ మహాదేహానికి కొల్చారం ఎస్సై మొహమ్మద్ గౌస్ పూలమాలతో నివాళులర్పించారు.

## వీరభద్రేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ గా సతీష్ కులకర్ణి



**అందోల్,డిసెంబర్ 26(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల వీరభద్రేశ్వర దేవాలయం చైర్మన్ గా రాయికోడ్ గ్రామానికి చెందిన సతీష్ కులకర్ణి నియమితుల య్యారు.ఈ అవకాశాన్ని కల్పించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సతీష్ కులకర్ణి మాట్లాడుతూ...దేవాలయంకు సంబంధించిన ప్రతి సమస్యను భక్తులకు ఇబ్బంది కలగకుండా నాకు ఇచ్చిన కర్తవ్యాన్ని అంతరాత్మతో నెరవేరుస్తానని తెలిపారు.అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా సతీష్ కులకర్ణి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## అత్తాపూర్ డివిజన్ 228 బూత్ అధ్యక్షుడిగా నారెడ్డి అరుణ్ యాదవ్.



**రాజేంద్రనగర్,డిసెంబర్26** అత్తాపూర్ డివిజన్ పరిధిలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని 228 బూత్ అధ్యక్షుడు నారెడ్డి అరుణ్ యాదవ్ అన్నారు.గురువారం అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు సాబాద విజయ్ కుమార్ అధ్యక్షతన హైదర్ గూడ బూత్ నెంబర్ 228 డోనాల్డ్ చర్చ్ బూత్ అధ్యక్షుడిగా నారెడ్డి అరుణ్ యాదవ్ ను నియమిస్తూ ప్రకటించారు.ఈ మేరకు నియామక పత్రాన్ని అందజేశారు.లాభార్ది ప్రముఖ్ మల్లేష్ యాదవ్,సెక్రటరీ కొంగల సాయి,వాట్సాప్ ప్రముఖ్ పవన్ యాదవ్ లు నియమితులయ్యారు.ఈ మేరకు వారికి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి,నల్లింగ్ రమేష్ పుస్తకాల సుదర్శన్ లు శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ...భారతీయ జనతా పార్టీ పట్ల ప్రజలు పూర్తి నమ్మకంతో ఉన్నారని అన్నారు.పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు,కార్యకర్త శ్రమించాలని సూచించారు.ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా పార్టీ తరపున పోరాడి సమస్యలను పరిష్కరించాలని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. మహిళల ఎదుగుదల,భద్రత కోసం ప్రవేశపెట్టిన చట్టాలు,పథకాలు ప్రతి ఒక్కరికి తెలపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు రావుల జగన్,సాయి యాదవ్,కాకుళారం కృష్ణ,తాటి రాజు కే.మహేందర్,మోటే నరేశ్,రాజేష్ రెడ్డి,కృష్ణ యాదవ్,రాజమణి,మౌనిక,స్వప్న,లక్ష్మి బాయ్, సచిన్,హనుమంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పోరాట యోధుడు కామ్రేడ్ కెవల్ కిషన్

**ఆయన పోరాటం నేటి తరానికి స్పూర్తి..**
**నీలం మధు ముదిరాజ్**



**రామాయంపేట,డిసెంబర్26(సూర్య రేఖ)** పేదల సంక్షేమం కోసం పరితపించిన పోరాట యోధుడు కామ్రేడ్ కేవల్ కిషన్ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు అన్నారు.మెదక్ జిల్లా చేగుంట మండలం పొలంపల్లి గ్రామంలో స్వర్గీయ కేవల్ కిషన్ ముదిరాజ్ స్మారకార్థం ఆయన సమాధి వద్ద ప్రతి సంవత్సరం నిర్వహించే జాతరలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్,ఎమ్మెల్సీ శుభాష్ రెడ్డి,తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్, కెవల్ కిషన్ కూతురు డాక్టర్ వీణ కుమారి గార్లతో కలిసి నీలం మధు పాల్గొని ఆయన సమాధి వద్ద నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిరంతరం ప్రజల హక్కుల కోసం పోరాటం చేసి ప్రజల కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు కేవల్ కిషన్ అన్నారు.మెదక్ ప్రాంతంలోని జమిందారుల ఆగడాలతో విసిగి వేజారిన పేదలను ఒక్కటి చేసి ప్రజాపోరాటాలు నిర్వహించారని తెలిపారు.దున్నేవాడికే భూమి అంటూ భూ పోరాటాలు చేసి పేదలకు భూములు పంచిపెట్టారని కొనియాడారు.అలాగే కార్మికుల కోసం అనేక పోరాటాలు చేసి హక్కుల సాధనకు కృషి చేశాడన్నారు.అలాంటి మహనీయున్ని ప్రజలు స్మరించుకుంటూ ఆయన వర్ధంతి సందర్భంగా ఆయన సమాధి చుట్టూ ఎడ్లబండ్లను తిప్పుతూ జాతరను చేయడం ప్రశంసనీయమని తెలిపారు.ప్రజల కోసం జీవించి ప్రాణాలర్పించిన మహనీయులని ప్రజలు తమ గుండెల్లో పెట్టుకొని కొలుస్తారనడానికి నిదర్శనమే కెవల్ కిషన్ పోరాటం అన్నారు.అలాంటి మహనీయుని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువతరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు పుట్టి అక్షయ్,మాజీ సర్పంచ్ సత్యం, స్వరూప, సత్యనారాయణ, గోపాలకృష్ణ, శ్రీకాంత్, శివన్న,బోయిని అరుణ,హెచ్ సి యు శివ,ఓయూ,సంతోష్,దుబ్బాక భాస్కర్,జలిగారి ఎట్టయ్య,సుంకరబోయిన మహేష్,నారబోయిన శ్రీనివాస్,పిల్లుట్ల గంగాధర్,సదుల్నగర్ కృష్ణ,సత్యం,మణిదీప్,తలారి భిక్షపతి,ఉత్సవ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# మొగల్ నవాబుల చిత్రహింసలను తట్టుకొని వారు నమ్మిన మతాన్ని కొనసాగించిన జోరాబర్ సింగ్,ఫతేసింగ్లు.







**ఘనంగా వీర బాల దివాస్ కార్యక్రమం..**
**ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,**
**రాజేంద్రనగర్ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డిలు**

**రాజేంద్రనగర్,డిసెంబర్26** మొగల్ నవాబుల చిత్రహింసల ను తట్టుకొని వారు నమ్మిన మతాన్ని కొనసాగించిన జోరాబర్ సింగ్,ఫతేసింగ్లు ఆదర్శనీయులని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు.గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ నౌ నెంబర్ గురుద్వారలో వీర బాల దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అనంతరం వారు జూరాబర్ సింగ్,ఫతేసింగ్లకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...17వ శతాబ్దంలో మొగల్ నవాబ్ వజీర్ ఖాన్ మతం మారాలంటూ చిత్రహింసలు పెట్టారని గుర్తు చేశారు.అయినా నమ్మిన ధర్మాన్ని మరువకుండా నిరాకరించి బలిదానం చేసుకున్న గొప్ప వీరులని గుర్తు చేశారు.వీరి ధైర్య సాహసాలను త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు.వీర బాల దివాస్ జరుపుకొని ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు.సాహిబ్ జాదాస్ ల ఆదర్శ ప్రాయమైన ధైర్యం గురించి పౌరులకు , చిన్నారులకు తెలియజేసేందుకు ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. షాహిబ్‌జాదీదాస్ ధైర్య సాహసాలను నేటి ప్రపంచానికి తెలియజేయవలసిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొక్క బాల్ రెడ్డి, మల్లారెడ్డి, కొమరయ్య, అత్తాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు విజయ్,గురుజార్ కమిటీ సభ్యులు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కురువలకు ప్రత్యేక కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలి





## హెచ్పీ కేఎస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణలో శ్రీనివాస్ కురువ

**రాజేంద్రనగర్,డిసెంబర్26(సూర్య రేఖ)** ఏళ్ల తరబడి కురువ కులస్తులు ఎలాంటి గుర్తింపుకు నోచుకోకుండా అనేక ఇబ్బందులకు గురవుతున్నారని హైదరాబాద్,పాలమూరు కురువ సంఘం వ్యవస్థాపకులు కొల్లంపల్లి శ్రీనివాస్ కురువ అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డినగర్ లో పోచమ్మ దేవాలయంలో బీర లింగేశ్వర స్వామి కళ్యాణ మండపంలో హెచ్పీ కేఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి కురువ సంఘం సభ్యులు,కురువ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ మేరకు కురువ సంఘం చేస్తున్న సేవ కార్యక్రమాలను గుర్తు చేసి ప్రశంసించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..గొర్రె కాపరులు అప్పులు తెచ్చి గొర్రెలను కొని అనేక కష్టనష్టాలను కోర్చి వాటిని కాపాడుకుంటూ జీవనం సాగిస్తున్నారని అన్నారు.పొరపాటున గొర్రెలు చనిపోతే గొర్రె కాపరులు ఒక్కసారిగా రోడ్డున పడాల్సిన పరిస్థితిలో ఏర్పడుతున్నాయని అన్నారు.దీంతో విధిలేని పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాలకు వలసపోయి జీవనాన్ని సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం స్పందించి కురువ కులస్తులను గుర్తించి వారికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.కురువల సమస్యలను గుర్తించి కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాదారం కృష్ణ కురువ,జంట నగరాల అధ్యక్షుడు ఎస్ వెంకటేష్ కురువ,రామచందర్ కురువ,శ్రీనివాస్ కురువ, హనుమంతు కురువ,రాము కురువ,అశోక్ కురువ,శ్రీను కురువ,మల్లేష్ కురువ,శివ కురువ,మహేందర్ కురువలు పాల్గొన్నారు. అంతేకాకుండా చిన్నారి చేతన ఆనంద్ తన చిన్ని చిన్ని మాటలతో అందరిని అలరించారు.

# సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం.





**సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా చింతల రాఘవేందర్ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నిక**

**రాజేంద్రనగర్,డిసెంబర్26** సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలని, ఆర్‌టిఐ బోర్డులు ఏర్పాటు చేయాలని సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ అన్నారు.సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా చింతల రాఘవేందర్ ముదిరాజ్ ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భం గా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ మాట్లాడుతూ...ప్రజలు కోరిన సమాచారాన్ని 30 రోజుల్లో పు ఇవ్వాలని,వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలని అన్నారు.సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని, ప్రజలతో పాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ పంచాయతి నుండి మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో సమాచారం తీసుకోవచ్చని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని దుర్వినియోగం చేయకూడదని,అవసరమైన సమాచారం మేరకే ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తీసుకోవాలని సూచించారు.రాష్ట్ర కార్యానిర్వాహక అధ్యక్షులుగా ఎన్నికైన చింతల రాఘవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ...సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చున్నారు.ప్రభుత్వ కార్యాలయాలకు వెన్నెముక అయిన సమాచార హక్కు చట్టం 2005 కు సంబందించిన 4 (1) బి సంబంధించిన 17 అంశాల సమాచారం,రిజిస్టర్ 1,రిజిస్టర్ 2 న గల కాపీలను ఉచితంగా,స్వచ్ఛందంగా ప్రజలకు కోరినప్పుడు అధికారులు ఇవ్వాలని అన్నారు. మూడో వ్యక్తి సమాచారం విషయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సమాచారం అయితే సెక్షన్ 11 (1) ప్రకారంగా దరఖాస్తుదారునికి అధికారులు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇవ్వని అధికారులకు కనిష్టంగా 250 నుండి గరిష్టంగా రూ.25 వేల వరకు జరిమానాలు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ విధిస్తారని అన్నారు.సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సిబిఐ,సిఐడి,కోర్టు జడ్జిమెంట్, దేశ భద్రత సమాచారం, పోలీస్ స్టేషన్ భద్రత, ఆయుధాల సమాచారాన్ని మినహాయించబడిందన్నారు.ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని బయటకు తీయాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్,గ్రేటర్ హైదరాబాద్ అధికార ప్రతినిధి రాసునూరి లక్ష్మణ్,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ముచ్చర్ల మల్లేష్,రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మాదగోని సత్యం తదితరులు పాల్గొన్నారు.

## గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి



**రామాయంపేట,డిసెంబర్26(సూర్య రేఖ)**మెదక్ జిల్లా రామాయంపేట మండలం ఝాన్సీ లింగాపూర్ గ్రామంలో ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి పర్యటించారు.గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ రైతు సంఘం మండల అధ్యక్షులు బానప్ప గారి నర్సారెడ్డి నూతన గృహప్రవేశం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.సత్యనారాయణ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కేంద్ర మంత్రి ఎస్పీ సింగ్ బాఘేల్ ను మర్యాదపూర్వకంగా బిజెపి నాయకులు



**రాజేంద్రనగర్,డిసెంబర్26(సూర్య రేఖ)** జాతీయ చేపల అభివృద్ధి సమావేశానికి వచ్చిన కేంద్ర మంత్రి ఎస్పీ సింగ్ బాఘేల్ ను రాజేంద్రనగర్ అసెంబ్లీ బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.కేంద్ర మంత్రిని కలిసిన వారిలో జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి,పార్లమెంటరీ కన్వీనర్ ఎన్.మల్లారెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్,జయకుమార్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## భీమ్ ఆర్మీ తెలంగాణ ఆధ్వర్యంలో ఘనంగా ఉద్దమ్ సింగ్ జయంతి వేడుకలు..




**తుర్కయంజాల్,డిసెంబర్26(సూర్యరేఖ)**తెలంగాణ భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ ఆలోచన సిద్ధాంతకర్త ఉద్ధమ్ సింగ్ జయంతి వేడుకలను తెలంగాణ భీమ్ ఆర్మీ రాష్ట్రకార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ రాష్ట్ర కార్యాలయం టీకేఆర్ కమాన్ దగ్గరలో గల శక్తినగర్ నుండి ఎల్బీనగర్ కూడలిలో గల అంబేద్కర్ విగ్రహం దగ్గరకు ఉద్ధమ్ సింగ్ చిత్రపటంతో భారీ ర్యాలీని పాదయాత్రను చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ కార్మిక రాష్ట్ర అధ్యక్షులు కొంగరి అశోక్ మాట్లాడుతూ...భీమార్మి తరుపున ఉద్ధం సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఉద్ధమ్ సింగ్ ఎక్కడ అయితే బ్రిటిష్ ప్రభుత్వం పంజాబ్ లో జలియన్వాలాబాగ్లో చేసిన హింసకాండను చూసి చలించిపోయి తన జీవితం అంతా భారతదేశానికి బ్రిటిష్ ప్రభుత్వం పీడిత ప్రాంతాలను నుంచి పారదోలె విధంగా ఆయన చేసిన ధైర్య సాహసాలను గుర్తు చేశారు.అదేవిధంగా ఈరోజుకి కూడా ఎక్కడ అయితే అన్యాయం జరుగుతుందో అక్కడ భీమ్ ఆర్మీ అండగా ఉంటుందని,ఉద్ధమ్ సింగ్ ధైర్య సాహసాలను ఆయన సిద్ధాంతాలను కూడా భీమ్ ఆర్మీ కొనసాగించి రాష్ట్రంలోని అనేక కార్మిక వ్యవస్థలను కూడా ఏకం చేసి మా బీమ్ ఆర్మీ ముందుకు పోతుందని చెప్పుకొచ్చారు.బీమ్ ఆర్మీ ఉపాధ్యక్షులు అల్లు వీర వెంకట కృష్ణారెడ్డి ఉద్ధమ్ సింగ్ జయంతి వేడుకలలో మాట్లాడుతూ...రాబోయే రోజులలో బిమ్ ఆర్మీ ఒక ఉప్పెనెల పుట్టుకొస్తుందని, అలాగే ఉద్ధమ్ సింగ్ బ్రిటిష్ ప్రభుత్వ అధికారుల పైన తిరుగు బాటు తనం ధైర్య సాహసాలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ రాష్ట్ర కార్మిక శాఖ అధ్యక్షులు కొంగరి అశోక్,ఉపాధ్యక్షులు అల్లు వీర వెంకట కృష్ణారెడ్డి,మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు సింగారం మౌనిక,ముఖ్య సభ్యులు నల్ల కృష్ణ,కే. వెంకటేష్,ఎరుకల రాములు,గంగారపు చిరంజీవి, మోహిన్,సద్దా హుస్సేన్,శరగల శరత్ కుమార్, తంగిడాల వెంకటనారాయణ రెడ్డి,భీమ్ ఆర్మీ సభ్యులు ప్రజలు పాల్గొని ఈ జయంతి వేడుకను విజయవంతం చేశారు.

## ఆదాలను కలిసిన జిల్లా యూత్ వైసీపీ నూతన అధ్యక్షులు నాగార్జున్.



**నెల్లూరు ఉదయం ప్రతినిధి డిసెంబర్ 26:** నెల్లూరు పార్లమెంట్ నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీల కులు ఆదాల ప్రభాకర్ రెడ్డిగారిని గురు వారం సాయంత్రం ఆయన క్యాంపు కార్యాలయంలో జిల్లా వైఎస్ఆర్ కాంగ్రె స్ పార్టీ యువజన విభాగం నూతన అధ్యక్షులుగా నియమితులైన కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున్ మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా యూత్ విభాగం అధ్యక్షులుగా నియమితులైన ఊటుకూరు నాగార్జున్ ను మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా యూత్ అధ్యక్షులుగా నియమితులైన కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున్ మాజీ ఎంపీ ఆదాలకు పుష్పగుచ్ఛం అందించి దుశాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డిగారిని దుశాలువాతో జిల్లా యూత్ అధ్యక్షులు ఊటుకూరు నాగార్జున్ సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాశం శ్రీనివాస్, మహిళా నాయకురాలు మల్లి నిర్మల పలువురు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ముమ్మాటికి శేషయ్యపై తప్పుడు కేసే"

## –కాకాణి.



**నెల్లూరు ఉదయం ప్రతినిధి డిసెంబర్ 26:** నెల్లూరు కేంద్ర కారాగారంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకట శేషయ్యను కలవడానికి వచ్చిన సందర్బంగా మాజీ మంత్రివర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా?? కాకాణి గోవర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ వెంకట శేషయ్య విషయంలో ఒక మహిళ ఇచ్చిన కేసును పోలీసులు, రెవిన్యూ సిబ్బంది తప్పుదారి పట్టించి, శేషయ్యను జైలు పాలు చేయడం అన్యాయం. వెంకట శేషయ్య అరెస్టు దగ్గర నుండి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచే వరకు సిఐ, రెవిన్యూ ఇన్స్ పెక్టర్ అనేక ఉల్లంఘనలకు పాల్పడ్డా, మౌనంగానే భరించాం. మెజిస్ట్రేట్ ముందు శేషయ్యను హాజరు పరిచినప్పుడు కేసుకు తగిన ఆధారాలు లేవని, ఆధారాలుంటే సమర్పించాలని మెజిస్ట్రేట్ రిమాండ్ ను తిరస్కరించి తిప్పి పంపారు. వెంకటాచలం సీఐ సుబ్బారావు శేషయ్యను ఎలాగైనా, జైలుకు పంపాలని తప్పుడు స్టాంప్ పేపర్లు తెప్పించి, కుటుంబ సభ్యులు ఇంట్లో లేకపోయినా, వాళ్ళు ఇంట్లోనే ఉన్నట్లు, వాళ్లే ఖాళీ స్టాంప్ పేపర్లు సిఐ చేతికి ఇచ్చినట్లు మాహాజరునామాలో పేర్కొని, తప్పుడు సాక్ష్యాలను కోర్టుకు సమర్పించారు. వెంకటాచలం సీఐ సుబ్బారావు తాను సృష్టించిన తప్పుడు సాక్ష్యానికి రెవిన్యూ ఇన్స్ పెక్టర్ రవి వంతపాడుతూ, సీజ్ చేసినట్టుగా, సంఘటన స్థలానికి రాకుండానే దొంగ సంతకం చేసి ద్రోహానికి పాల్పడ్డారు. సర్కిల్ ఇన్స్ పెక్టర్, రెవిన్యూ ఇన్స్ పెక్టర్లు కోర్టుకు సమర్పించిన తప్పుడు సాక్ష్యాలు, రికార్డులు తారుమారు నా కళ్ల ముందే జరిగినందున వాస్తవాలు బయటికి చెబుతున్నాం. ఎస్పీ విచారణ చేపట్టి, ఆరోజు సంఘటన స్థలంలో సీఐ,ఆర్ఐ సృష్టించిన తప్పుడు సాక్ష్యాలపై, నాతోపాటు అక్కడికి చేరుకున్న వందలాదిమందిని ఎవరిని విచారించిన వాస్తవాలు వెలుగు చూస్తాయి. తప్పుడు సాక్ష్యాలు కోర్టులో సమర్పించి శేషయ్యకు రిమాండ్ విధించే విధంగా సిఐ,ఆర్ఐ లు కుట్రపన్నారు. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులు, రెవిన్యూ సిబ్బంది వందలాది ప్రజల సమక్షంలో తప్పుడు సాక్ష్యాలతో కేసులు నడిపించే ప్రయత్నం చేస్తున్నందున ముమ్మాటికీ ఇది తప్పుడు కేసేనని నిర్ధారించు కున్నాం. శేషయ్య అరెస్టు, రిమాండ్ విషయంలో జరిగిన అనేక అవకతవకలు, ఉల్లంఘనలపై న్యాయస్థానాలను ఆశ్రయిస్తాం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ ఘటనపై విచారణ జరిపించి, బాధ్యులైన వారందరిపై చర్యలు తీసుకుంటాం తప్ప, ఎవరిని విడిచిపెట్టం.శేషయ్యను రాజకీయంగా ఎదుర్కోలేక, పిరికిపంద సోమిరెడ్డి పోలీసులను, రెవిన్యూ సిబ్బందిని అడ్డుపెట్టుకొని దొంగ కేసులు బనాయించి, జైలుకు పంపారు. సోమిరెడ్డి తాను తన కొడుకు తప్ప సొంత తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో సహా, ఎవ్వరినీ ఎదగనివ్వడు, ఎవ్వరికి సహాయం చేయడు.సర్వేపల్లి నియోజకవర్గం లో కార్యకర్తల నోటి దగ్గర కూడు కూడా తాను, తన కొడుకు లాగేసుకుంటున్నారు తప్ప, సొంత కార్యకర్తలను కూడా పట్టించుకోవడం లేదు. శేషయ్య విషయంలో సోమిరెడ్డి ప్రోద్బలంతో పోలీసులు రెవిన్యూ సిబ్బంది ద్వారా నడిపిన కుట్రకోణం త్వరలోనే బట్టబయలు అవుతుంది. నెల్లూరు జిల్లాలో పోలీసులు ఎవరిపైనైనా, అన్యాయంగా దాడికి పాల్పడితే, సంఘటితంగా అందరం కలిసి వెళ్లి ప్రశ్నిద్దాం.. కేసులు పెడితే జైలుకు వెళ్దాం. పోలీసులు, కేసులు, అరెస్టులకు భయపడి బ్రతకాల్సిన అవసరం లేదు.. ప్రభుత్వాలు ఎన్నడూ శాశ్వతం కాదు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ, వైయస్సార్ కాంగ్రెస్పార్టీ నాయకులను, కార్యకర్తలను వేధించిన వారిని ఎవ్వరినీ విడిచిపెట్టం.నెల్లూరు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎవరికైనా, ఎప్పుడైనా, ఏ కష్టం వచ్చినా, ఏ నష్టం వాటిల్లినా, మీ కుటుంబ సభ్యుడిగా, మీ తోబుట్టువుగా, మీ బిడ్డగా అండగా నిలుస్తా అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి 31వ ఆరాధన ఉత్సవములు.

**నెల్లూరు ఉదయం ప్రతినిధి డిసెంబర్ 26:** కంచి కామకోటి పీఠాధిపతులు బ్రహ్మీలీన శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారి 31వ ఆరాధన ఉత్సవములు గురువారం మార్గశీర్ష బహుళ ఏకాదశి నాడు సాయంత్రం 6 గంటల నుండి ఆదిశంకర ధ్యాన మందిర ప్రాంగణంలో చక్రాల వారి ట్రస్ట్ మరియు ధ్యాన మందిర కమిటీ ఆధ్వర్యంలో పరమాచార్య శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారి 31 వ ఆరాధన ఉత్సవములు నిర్వహింపబడినవి ఉదయం శ్రీ శ్రీ శ్రీ స్వామివారికి షోడశోపచార పూజార్చనలు జరిగినవి సాయంత్రం కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ మేనేజర్ స్వామి సమయానందనాధ తన చిన్నతనంలో స్వామివారు నెల్లూరు పర్యటనలో ఉన్నప్పుడు దాదాపు పది రోజులు వారికి పరిచర్యలు చేయడం తన పూర్వజన్మ సుకృతము మరియు గురు కృప అని తెలిపారు శ్రీ శ్రీ శ్రీ చంద్ర శేఖరేంద్ర స్వామి వారు విల్లుపురం లో జన్మించినారని, తిరుపతి పట్టణంలో వేద పాఠశాలలో విద్యార్థిగా ఉన్నప్పుడు వారి 13వ ఏట కంచి కామకోటి పీఠాధిపతులుగా అభిషిక్తులై 87 సంవత్సరములు కంచి కామకోటి పీఠ పాలన కావించి 1994 జనవరి 8వ తేదీ శ్రీముఖ నామ సంవత్సరం మార్గశిర ఏకాదశి శనివారం నాడు మహాభినిష్క్రమణ కావించినారని వారి యొక్క 31 వ ఆరాధన మహోత్సవములు నేడు మా వేదిక పై 5వ పర్యాయం జరుపుకుంటున్నందులకు చాలా సంతోషంగా ఉన్నదని చెప్పారు ఇంకా మన భారతావనిలో సుదీర్ఘ చరిత్ర గల ఏకైక పీఠము కంచి కామకోటి పీఠమని అలాగే చాలా కాలము పీఠాధిపతిగా కొనసాగిన యతీశ్వరుడు శ్రీ శ్రీ శ్రీ స్వామివారని కొనియాడారు శంకరుల వారు అపర శంకరుడు అయితే శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారు అపర శంకరాచార్యులుఅని కూడా చెప్పారు ఇంకా శ్రీశ్రీశ్రీ స్వామి వారు కూడా ఆసేతు హిమాచలం అనేకమార్లు కాలినడకనే పయనించి ధర్మ ప్రచారం కావించారని అద్వైత మత సిద్ధాంతాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రచారం చేసిన ధర్మకర్మ అనుష్టాన పరులు శ్రీశ్రీశ్రీ స్వామివారని అందుకే వారు నడిచే దైవంగా సుప్రసిద్ధులైనారని తెలిపారు అతి సామాన్యులను కూడా దగ్గరికి తీసుకుని తన మహిమలను అందజేసిన మహా మనిషి అందుకే పెరియ స్వామి వారు పరమాచార్య అయ్యారని పేరుతో అవసరం లేకుండా కేవలం పరమాచార్య అనగానే ఎవరో అర్థమయ్యే సద్గురువులు, యతి ధర్మాన్ని నియమ నిష్ఠలతో అనుసరించిన ఏకైక పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వామి వారు మరియు ధర్మాచరణలో శ్రద్ధ భక్తి ఆసక్తి కలుగునట్లు ప్రజలందరికీ బోధించిన మహాయతీశ్వరులు శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర స్వామి వారొక్కరే అని తెలియచేసి నేటి ఆరాధన ఉత్సవాలకి అధ్యక్షత వహించవలసినదిగా మేనేజింగ్ ట్రస్టీ శ్రీ చక్రాల ఆనందకుమార్ గారిని, ముఖ్య అతిథిగా విచ్చేసిన చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారి ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ జంగా శివకుమార్ గారిని, నేటి ఉపన్యాస కులు బహుముఖ ప్రజ్ఞాశాలి వయోవృద్ధులు అయిన బ్రహ్మశ్రీ అగస్త్యరాజు వెంకట సుబ్బారావు గారిని వేదిక మీదకు ఆహ్వానించారు.అధ్యక్ష ఉపన్యాసములో ఆనంద కుమార్ గారు శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారు మా పెద్ద తాత గారికి సన్యాసాశ్రమం ఇచ్చినారని కనుక వారు మాకు పర పరపరమేష్టి గురువని మరియు శ్రీశ్రీశ్రీ స్వామి వారు 1948 ప్రాంతాల్లో మా గృహమున శ్రీచక్రార్చన పూజలు నిర్వహించారని తెలిపారు ముఖ్యఅతిథి శ్రీ జంగా శివకుమార్ గారు శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారి గురించి మరియు వారి ఉపన్యాస విశేషాలు గురించి తెలిపారు నేటి ఉపన్యాసకులు బ్రహ్మశ్రీ అగస్త్యరాజు వెంకట సుబ్బారావు గారు తమ ఉపన్యాసంలో శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారు కారణజన్ములని ప్రస్తుతించారు వీరికి విద్యాబుద్ధులు సునిశితంగా ఉండుటచే ప్రాథమిక విద్యాభ్యాసం రెండు మూడు సంవత్సరముల లోనే పూర్తయినది సకల శాస్త్ర పారంగతుడైన శ్రీశ్రీశ్రీ స్వామి వారు నిరాడంబరతకు ప్రతిరూపమని యతీశ్వర ధర్మములను ఎంతో శ్రద్ధా భక్తులతో ఆచరించిన



పీఠాధిపతి వీరు ఒక్కరే అనుట అతిశయోక్తి కాదని శిష్య వాత్సల్యములో వీరిని మించిన వారు లేరని వారి కాలంలోనే కంచి పీఠానికి పేరు ప్రఖ్యాతలు వచ్చి సుప్రసిద్ధమైనదని తెలుపుతూ వారి జీవన విశేషములు తెలిపారు ఇంకా శంకర వాగ్మయంలోని సౌందర్యలహరి శివానందల హరి శ్లోకములను భావార్ధములతో విశ్లేషించుచు తన ప్రవచనాన్ని కొనసాగించారు చక్రాల వారి ట్రస్ట్ ఆదిశంకర ధ్యాన మందిరం కమిటీ తరపున ముఖ్యఅతిథి జంగా శివకుమార్ ని సన్మానించారు ఉపన్యాసకులు శ్రీ అగస్త్య రాజు వెంకట సుబ్బారావు ని కూడా జ్ఞాపిక నగదు పురస్కారములతో సత్కరించారు నేటి కార్యక్రమములో పొందలూరు శివప్రసాద్ శ్రీమతి లక్ష్మీ కామాక్షి పద్య కళాపరిషత్ సభ్యులు ఆర్ షణ్ముగం గండికోట రామగోపాల్ , పోలవరపు నరసింహారావు గారు కోట రాజశేఖర్ చెక్కిరాల జయప్రసాద్ సూరం చంద్రశేఖర్ కోట శ్రీరామ మూర్తి తుర్లపాటి లక్ష్మీనారాయణ రావు నరసింహ కుమారు పాల్గొన్నారు చక్రాల వారి ట్రస్ట్ కార్యదర్శి ములుగు ఉదయ కుమార శర్మ ధ్యాన మందిర కమిటీ సభ్యులు అన్నవరం సత్యనారాయణ మైపాడు రాజా శర్మ పాలేటి ఛాయా కుమారి తంగిరాల వెంకట శ్రీకాంత్ తదితరులు పరమాచార్య భక్తులు ఆధ్యాత్మిక తత్పరులు పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేశారు మల్లవరపు లక్ష్మీనరసింహారావు వందన సమర్పణ కావించినారు

# ఏపీలో ఈ జిల్లాల్లో వర్షాలే వర్షాలు.




**నెల్లూరు ఉదయం ప్రతినిధి డిసెంబర్ 26:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు చోట్ల వర్షాలు పడుతున్నాయి. వాతావరణంలో వస్తున్న అనూహ్య మార్పులతో వర్షాలు కురుస్తున్నాయి. వరుస అల్పపీడనాలతో వర్షాల ముప్పు తప్పటం లేదు. తాజాగా పశ్చిమ మధ్య నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం కారణంగా ఏపీలోని పలు జిల్లాల్లో రానున్న 24 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తాజా అలర్ట్ జారీ చేసింది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. తాజా హెచ్చరికలతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. రాష్ట్రంలో పలు చోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం క్రమంగా బలహీనపడుతోందని ఏపీ ఎస్ డి ఎమ్ ఎ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. ఇది పశ్చిమ-నైరుతి దిశగా కదులుతూ రానున్న 24 గంటల్లో క్రమంగా బలహీనపడే అవకాశం ఉందన్నారు. పలు జిల్లాలో తేలికపాటి వర్షాలు కురిసే సూచనలున్నాయని పేర్కొన్నారు. రానున్న రెండ్రోజులు రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్, అన్నమయ్య , చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రదేశాలలో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని సూచించారు. రైతులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలహీన పడుతుండడంతో రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో చల్లటి గాలులు వీస్తున్నాయి. ఇవాళ ఉదయం నుంచి చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, అనంతపురం పరిసర ప్రాంతాల్లో మంచుతెరలతో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడింది. గడిచిన 24 గంటల్లో బొబ్బిలి, పార్వతీపురంలో నాలుగు సెంటీమీటర్ల అత్యధిక వర్షపాతం నమోదైంది. శనివారం తర్వాత రాష్ట్రంలో వర్షాలు తగ్గే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

## న్యూఢిల్లీలోని ఐఏఆర్ఐ డైరెక్టర్ గా డాక్టర్ సి.హెచ్ శ్రీనివాసరావు నియామకం..



**రాజేంద్రనగర్,డిసెంబర్ 26** రాజేంద్రనగర్ లోని నార్మ్ డైరెక్టర్ గా విధులు నిర్వహించే డాక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు న్యూఢిల్లీలోని ఐఏఆర్ఐ డైరెక్టర్ గా నియమితులైనట్టు నార్మ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ అనీజ గుత్తికొండ ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణా జిల్లాకు చెందిన ఆయన గత ఎనిమిదేళ్లుగా రాజేంద్రనగర్ లోని నార్మ్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు.ఐసిఏఆర్ లో అంతర్భాగమైన ఐఏఆర్ఐ (ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ )డైరెక్టర్ గా నియమితులయన తొలి తెలుగు వ్యక్తి.ఆయన స్థానంలో నార్మ్ జాయింట్ డైరెక్టర్ గా విధులు నిర్వహించే రామ సుబ్రహ్మణ్యం ఇన్చార్జి డైరెక్టర్ గా కొనసాగుతున్నట్లు వెల్లడించారు.

## శంషాబాద్ లో కనుల పండుగగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ..

**పాల్గొన్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**







**రాజేంద్రనగర్,డిసెంబర్26(సూర్యరేఖ)** అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ ఆకాంక్షించారు. గురువారం శంషా బాద్ మున్సిపాలిటీ అయ్యప్పస్వామి ఆల యంలో ఏర్పాటు చేసిన గణపతి హెూమం లో అయ్యప్ప మహా పడిపూజ మహెూత్స వంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథి గా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణపతి హెూమం, అయ్యప్ప స్వామికి అభిషేకం నిర్వహించారు. అనంతరం ఎమ్మె ల్యే మాట్లాడుతూ స్వామివారి పడిపూజ మహెూత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు.ప్రజల పై అయ్యప్పస్వామి కృప చల్లని చూపు ఉంటుందని వివరించా రు.ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,సీనియర్ నాయకులు గణేష్ గుప్తా,దూడల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 8 కోట్లు వసూలు చేసిన మహిళా కానిస్టేబుల్

**కరీంనగర్ :** డబ్బున్న వ్యక్తులతో సాన్నిహిత్యంగా మెలుగుతూ, అనంతరం బ్లాక్ మెయిల్ చేస్తూ పలువురిని ముప్పుతిప్పలు పెట్టి దాదాపు రూ. కోటి వరకు దండుకుంది ఓ మహిళా హోం గార్డు. ఏకంగా పోలీస్ శాఖలో హోంగార్డుగా పనిచేస్తూ వ్యవహరించిన తీరు ఆ శాఖకే కళంకం తెచ్చిపెట్టేలా ఉంది. ఈ సంఘటన సిరిసిల్ల జిల్లా వేములవాడలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకెళ్తే..వేములవాడలో హోంగార్డుగా పనిచేస్తుండగా రాజన్న ఆలయ అనే మహిళ.. అదే జిల్లాలో ఏఈగా పనిచేసి రిటైర్డ్ అయిన శేఖర్తో కొంత కాలం క్రితం పరిచయం పెంచుకుంది. తన భర్త ఆరోగ్యం బాగాలేదని నమ్మబలికి అతని నుంచి రూ. 5లక్షలు వసూలు చేసింది. కొన్ని రోజుల తర్వాత తన డబ్బులు తిరిగి ఇవ్వాలని శేఖర్ అడిగాడు. దీంతో సదరు హోం గార్డు శేఖర్ ఫొటోలు మార్ఫింగ్ చేసి.. వాటి ద్వారా బ్లాక్ మెయిల్కి దిగింది. దీంతో బాధితుడు వేములవాడ ఠాణాలో డిసెంబర్ 5న ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది.ఆ తర్వాత వేములవాడ రూరల్ మండలం అనుపురానికి చెందిన పరశురామ్తో లేడీ హోంగార్డు పరిచయం పెంచుకొని ఇలాగే బ్లాక్ మెయిల్ చేసి రూ.45 లక్షలు కాజేసింది. మోసపోయిన పరశురాం అక్టోబర్లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్లో ఇద్దరు న్యాయవాదులు కలిసి ఉన్న ఫొటోలను మార్ఫింగ్ చేసి బ్లాక్మెయిల్కు పాల్పడుతూ మరో రూ.15 లక్షలు డిమాండ్ చేయడంతో వేములవాడ ఠాణా,




## ముఖేశ్ మామయ్యా సెలబ్రిటీల ఫోన్ నంబర్లు పెట్టు

**జాతిరత్నాలు హీరో నవీన్ పొలిశెట్టి ప్రీ వెడ్డింగ్ వీడియో చూశారా..?**

జాతి రత్నాలు, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ సినిమాలతో హీరోగా సూపర్ బ్రేక్ అందుకోవడమే కాకుండా.. తన ఫ్యాన్ బేస్‌ను అమాంతం పెంచేసుకున్నాడు నవీన్ పొలిశెట్టి మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా తర్వాత నవీన్‌పొలిశెట్టి కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమాల్లో ఒకటి అనగనగా ఒక రాజు . చాలా రోజుల తర్వాత నవీన్ పొలిశెట్టికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ప్రీ వెడ్డింగ్ వీడియో లాంచ్ చేశారు మేకర్స్. రాజుగారి పెళ్లి విందులో చమ్మక్ చంద్ర అరేయ్ ఇది రాజుగారి పెళ్లి.. గెస్టులందరికీ గోల్డ్ ప్లేట్స్ మాత్రమే పెట్టండి.. అంటూ చెప్పే డైలాగ్స్‌తో మొదలైంది ప్రీ వెడ్డింగ్ వీడియో. అతిథుల్లో ఓ వ్యక్తి ఏంటండి వీళ్లు ప్లేటు గోల్డ్.. స్వీటు గోల్డ్ అంటున్నారు.. ఇదేమైనా మలబార్ గోల్డ్ వాళ్ల పెళ్లా అని అడుగుతుంటే.. మరో వ్యక్తి ఏవండి ఇది మా రాజుగారి పెళ్లండి అని అంటున్నాడు. నవీన్ పొలిశెట్టి ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ వెడ్డింగ్ క్యాసెట్ చూస్తూ.. ముఖేశ్ అంబానీకి ఫోన్ చేసి.. ముఖేశ్ మామయ్యా ఈవెంట్‌కు వచ్చిన సెలబ్రిటీల ఫోన్ నంబర్లు పెట్టు చెబుతా.. ఈ ఇయర్ అంతా అంబానీ పెళ్లి.. వచ్చే ఏడాదంతా రాజుగారి పెళ్లి అంటున్నాడు. జాతి రత్నాలు హీరో స్టైల్ ఆఫ్ హ్యూమర్ టచ్‌తో సాగుతున్న వీడియో సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రాన్ని %ఖీశీతీబఅవ ఖీశీబతీ జఱఅవఎఱం% కో ప్రొడ్యూస్ చేస్తుంది. మిక్కీ జే మేయర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు.

## ఓటీటీలోకి రాబోతున్న ‘కేసీఆర్’ మూవీ

జబర్దస్త్ రాకింగ్ రాకేశ్ కథానాయకుడిగా నటిస్తూ, నిర్మించిన తాజా చిత్రం కేశవ చంద్ర రమావత్ (కేసీఆర్). ఈ సినిమాకు ‘గరుడ వేగ’ అంజి దర్శకత్వం వహించగా.. అనన్య కృష్ణన్, లోహిత్, మైమ్ మధు, తనికెళ్ల భరణి, తాగుబోతు రమేష్, ధనరాజ్, జోర్దార్ సుజాత తదితరులు కీలక పాత్రల్లో నటించారు. నవంబర్ 22న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఇదే చిత్రం ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ తెలుగు ఓటీటీ వేదిక ఆహాలో ఈ సినిమా డిసెంబర్ 28 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలోని రంగబాయి తండాకు చెందిన యువకుడే కేశవచంద్ర రమావత్ (కేసీఆర్). చిన్నతనంలో తెలంగాణ ఉద్యమం నడుస్తున్న సందర్భంలో కేసీఆర్ ప్రసంగాలు విని ఆయనపై అభిమానం పెంచుకుంటాడు. తండాలో అందరూ అతన్ని చోటా కేసీఆర్ అని పిలుస్తుంటారు. పేద గిరిజన కుటుంబం కావడం వల్ల కుటుంబాన్ని తానే వృద్ధిలోకి తీసుకురావాలని తపిస్తుంటాడు. అదే ఊరిలో ఉండే మరదలు మంజు (అనన్య కృష్ణన్) కేశవ చంద్ర రమావత్‌ను ప్రేమిస్తుంటుంది. ఇరు కుటుంబాలు కూడా వారిద్దరికి పెళ్లి చేయాలనే నిర్ణయానికి వస్తారు. అయితే బాగా చదువుకున్న పట్నం అమ్మాయిని పెళ్లాడితే జీవితం బాగుంటుందని, కుటుంబ ఆర్థిక స్థితిగతులు కూడా మెరుగుపడతాయనే స్నేహితుల తప్పుడు మాటల ప్రభావంతో మంజును పెళ్లాడటానికి నిరాకరిస్తాడు కేశవ చంద్ర రమావత్. దీంతో మామ భీమ్లానాయక్ (మైమ్ మధు) ఆగ్రహానికి గురవుతాడు. ఈలోగా తండాలో ఉండే బాగా డబ్బున్న ఆసామి కూతురుతో కేశవ చంద్ర సంబంధం కుదుర్చుకుంటాడు. అయితే ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలోనే తాను పెళ్లి చేసుకుంటానని, హైదరాబాద్‌కు వెళ్లి ఆయన్ని కలుసుకొని ఒప్పిస్తాననే లక్ష్యంతో కేశవ చంద్ర రమావత్ హైదరాబాద్‌కు చేరుకుంటాడు. అక్కడ అతనికి ఎలాంటి కష్టాలు ఎదురయ్యాయి? రింగ్ రోడ్డు వల్ల తన ఊరి ఉనికే ప్రశ్నార్థమైన తరుణంలో ఆ సమస్య పరిష్కారానికి కేశవ చంద్ర రమావత్ ఏం చేశాడు? కుటుంబానికి మాటిచ్చిన విధంగానే కేసీఆర్‌ను తన ఊరికి తీసుకురాగలిగాడా? చివరకు కేశవ చంద్ర రమావత్ ఎవరితో కలిసి పెళ్లిపీటలెక్కాడు? అనే ఆసక్తికరమైన ప్రశ్నలకు సమాధానంగా సినిమా కథ నడుస్తుంది.





## భయపెట్టించేందుకు వస్తోన్న శబ్ధం..

**ఆదిపినిశెట్టి థియేటర్లలోకి వచ్చే టైం ఫిక్స్..!**

తెలుగు, తమిళంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న యాక్టర్లలో ఒకరు ఆది పినిశెట్టి ఈ టాలెంటెడ్ యాక్టర్ కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమా శబ్దం వైశాలి ఫేం అరివజగన్ వెంకటాచలం దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ క్యూరియాసిటీ పెంచేస్తుంది. చాలా రోజుల తర్వాత విడుదల తేదీపై క్లారిటీ ఇచ్చారు మేకర్స్. ఈ చిత్రాన్ని 2025 ఫిబ్రవరి 28న విడుదల చేస్తున్నట్టు ప్రకటిస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు. భయం శబ్ధం భయపెట్టించేందుకు వస్తోంది.. అంటూ లాంచ్ చేసిన లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. హారర్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తోన్న ఈ మూవీలో అలనాటి అందాల తార లైలా కీలక పాత్రలో నటిస్తుండగా.. సిమ్రన్, లక్ష్మీ మీనన్, రెడిన్ కింగ్ స్లే ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 7జీ ఫిలిమ్స్, అల్ఫా ఫ్రేమ్స్ బ్యానర్లపై సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాకి ఎస్ థమన్ మ్యూజిక్ అందిస్తున్నాడు. వైశాలి తర్వాత ఆది పినిశెట్టి, అరివజగన్ వెంకటాచలం కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది.




## రూ.1700 కోట్లు..

**‘బాహుబలి 2’ రికార్డుకి దగ్గరైన ‘పుష్ప 2 ది రూల్’**

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప2 సినిమా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న విషయం తెలిసిందే. కేవలం బాలీవుడ్‌లోనే రూ.700 కోట్లకు పైగా రాబట్టిన ఈ చిత్రం హిందీలో అత్యధిక కలెక్షన్స్ సాధించిన చిత్రంగా నిలిచింది. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం మరో రికార్డును నమోదు చేసింది. ఈ చిత్రం కేవలం 21 రోజుల్లోనే రూ.1705 కోట్ల వసుళ్లను రాబట్టి రూ.2000 కోట్ల దిశగా దూసుకువెళుతుంది. అయితే ఇదే క్రేజ్ మరికొన్ని రోజులు ఉంటే ప్రభాస్ బాహుబలి 2 మీద ఉన్న అత్యధిక కలెక్షన్ల రికార్డును కూడా ఈ సినిమా చెరిపివేయనున్నట్లు తెలుస్తుంది. బాహుబలి 2 చిత్రం రూ.1800 కోట్ల వసూళ్లను సాధించి రెండో స్థానంలో ఉంది. దీనికంటే ముందు రూ.2300 కోట్లతో దంగల్ ఉంది. అయితే పుష్ప బాహుబలి 2 ని బీట్ చేయాలి అంటే పుష్ప 2 ఇంకో రూ.100 కోట్ల కలెక్షన్స్ రాబట్టాలి. ఇప్పటికే ఈ సినిమా ఆన్‌లైన్‌లో లీక్ అవ్వడంతో మూవీ కలెక్షన్లపై భారీ ఎఫెక్ట్ పడింది. దీంతో ఈ రికార్డును కొడుతుందా లేదా అనేది చూడాలి.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,